# జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆస్తమా వ్యాధిగ్రస్తులకు అందించే చేప ప్రసాదం పంపిణీ జూన్ 8న ప్రారంభించనున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఉబ్బసం, శ్వాస కోస వ్యాధులను వివారించేందుకు ఉచితంగా అందించే చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేప ప్రసాదం పంపిణీ ఉంటుందని బత్తిని మృగశిర ట్రస్టు నిర్వాహకులు, దివంగత బత్తిని హరినాథ్?కొడుకు అమర్నాథ్? గౌడ్ తెలిపారు.జూన్ 8వ తేదీన తమ కుటుంబ సభ్యులు చేప ప్రసాదం సేవించిన తర్వాత సాయంత్రం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానానికి

-4 లో



# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

# సామాన్య మహిళగా బస్టాండ్‌లో సీపీ సుమతి... పోకిరీల ఆటకట్టు

- ఆకతాయిల ఆగడాలు అరికట్టేందుకు సీపీ సుమతి స్పెషల్ ఆపరేషన్
- సాధారణ మహిళగా బస్టాండ్‌లో ఒంటరిగా నిలబడిన సీపీ
- ఆమెను వేధించిన సుమారు 40 మంది యువకులు
- పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే
- అందరినీ అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చిన పోలీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:**మల్కాజిగిరి పోలీస్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన బి. సుమతి ఆకతాయిల ఆగడాలపై ఉక్కుపాదం మోపారు. ఈవ్ టీజింగ్‌ను అరికట్టేందుకు తానే స్వయంగా రంగంలోకి దిగి, అర్ధరాత్రి ఓ బస్టాండ్‌లో సామాన్య మహిళగా నిలబడ్డారు. ఆమెను గుర్తుపట్టని పోకిరీలు వేధించడంతో, అక్కడే మాటువేసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నిన్న అర్ధరాత్రి మల్కాజిగిరి పరిధిలోని ఓ బస్టాండ్‌కు సీపీ సుమతి ఒంటరిగా చేరుకున్నారు. ఆమె ఉన్నతాధికారి అని తెలియని సుమారు 40 మంది పోకిరీలు ఆమె చుట్టూ చేరారు. రకరకాల ప్రశ్నలతో ఇబ్బంది పెట్టారు. ఈ క్రమంలో సాధారణ మహిళలు ఎదుర్కొనే వేధింపులను ఆమె స్వయంగా అనుభవించారు. పట్టుబడిన వారిలో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం ఆందోళన కలిగించే విషయం. ఆకతాయిల వేధింపులు శ్రుతి మించడంతో అక్కడికి చేరుకున్న ప్రత్యేక పోలీస్ బృందాలు వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం యువకులందరికీ కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో ఇలాంటి పనులకు పాల్పడవద్దని హెచ్చరించి పంపించారు. మహిళల భద్రత విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని సీపీ సుమతి ఈ ఆపరేషన్ ద్వారా స్పష్టమైన సంకేతాలు పంపారు.

# పంటలు కొంటూరా... లేక తన్నులు తింటూరా

## భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

- వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో ప్రభుత్వానికి హెచ్చరించిన కేటీఆర్
- పండించిన ప్రతి గింజను కొనేదాకా కాంగ్రెస్‌న్ని వదిలిపెట్టం
- రాష్ట్రంలోని రైతన్నల అవస్థలపై కష్టాలపై ఆవేదన
- కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగేళ్ల అయిన సందర్భంగా వరంగల్ లో సభ
- రాహుల్ గాంధీ డిక్లరేషన్ పేరుతో రాష్ట్ర రైతులను వంచించారు అన్న కేటీఆర్
- కాంగ్రెస్ వచ్చింది గతంలో ఉన్న వ్యవసాయ సంక్షోభాన్ని తెచ్చింది అన్న కేటీఆర్
- పలు తీర్మానాలను చేసిన రైతు సంగ్రామ సదస్సు



**హైదరాబాద్ పెన్ పవర్** రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరి సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో రైతన్నల పంటలు అన్ని చివరి గింజ దాకా కొనేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగు సంవత్సరాలైనా ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్ లో ఏర్పాటు చేసిన రైతు సంగ్రామ సదస్సు సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్న తీరుపైన విరుచుకుపడ్డారు.
రైతన్నలు ఆందోళన చెందవద్దని, ఆత్మహత్యల గురించి ఆలోచించవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కాలర్ పట్టుకొని కాంగ్రెస్ పార్టీని నిలదీద్దామని, గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తన్ని తరిముదాము కానీ ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం కొన్న పంటలకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న ఏకైక ఉద్దేశంతోనే రాష్ట్రంలోని రైతన్నలను మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.
రేవంత్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే రైతన్నల కష్టాలను పట్టించుకోవాలని, లేకుంటే తెలంగాణ రైతన్నలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిముతామని హెచ్చరించారు. గత 48 గంటల్లో దాదాపు ఎనిమిది మంది రైతన్నలు రాష్ట్రంలో

-4 లో

# సీఎం కాన్వాయ్ కోసం ప్రజల పనులకు అడ్డుకోవద్దు...

## గంటల తరబడి వాహనాలు నిలిపివేయొద్దు: డీజీపీ సీవీ ఆనంద్



**హైదరాబాద్ పెన్ పవర్:**సీఎం రేవంత్ రెడ్డి పర్యటనల సమయంలో ట్రాఫిక్ సమస్యలపై ఫోకస్ పెట్టారు డీజీపీ సీవీ ఆనంద్. ఈమేరకు బుధవారం ( మే 6 ) రాష్ట్రవ్యాప్తంగా పోలీసులతో వీడియో కాన్ఫరెన్స్

-4 లో

# సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

- కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత
- ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్
- హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ



**హైదరాబాద్ పెన్ పవర్:**విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చి కోట్లు దండుకుంటున్నాయని, వీటిని నియంత్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్నప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళనాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికారిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు.
ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.
ముఖ్యంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు.

-4 లో



# తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా ప్రొఫెసర్ వెంకట నారాయణ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్?గా ప్రొఫెసర్ వెంకట నారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్లు కొనసాగనున్నారు. తెలుగు భాషాభివృద్ధి, తెలంగాణ తెలుగు అకాడమీ ప్రచురణలను ఆయన పర్యవేక్షించనున్నారు. తెలంగాణలో 18 కార్పోరేషన్లకు చైర్మన్లు, వైస్ చైర్మన్లను నియమిస్తూ 2026 మే 06వ తేదీన ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా తెలంగాణ అకాడెమీ చైర్మన్ గా ప్రొఫెసర్ వెంకటనారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ వెంకటనారాయణ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. మేధావులను ఏకథాటిపైకి తెచ్చి ఉద్యమ ఆకాంక్షలను తెలియజేయడంలో ముందున్నారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత కూడా ప్రజా సమస్యలపై, ప్రభుత్వ విధానాలపై సూటిగా ప్రశ్నించేవారు. వివిధ రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించి తెలంగాణకు జరుగుతున్న

-4 లో

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రెండేళ్లలో లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం...

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్ పెన్ పవర్:**99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. బుధవారం ( మే 6 ) జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ వంశీకృష్ణ, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు ఎంపీ వంశీకృష్ణ. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసిందని... నిరుద్యోగులకు ఉపాధి కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ

-4 లో

# పంటలు కొంటారా... లేక తన్నులు తింటారా

-3 పేజి తరువాయి
ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు.రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ దగుల్బాజీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో రైతన్నలను నిండా ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీని తెచ్చి రైతు డిక్లరేషన్ పేరిట అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్నదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రైతు హామీలు ఇచ్చి డిక్లరేషన్ పేరిట ఓట్లు దోచుకొని ఢిల్లీకి పారిపోయారని, తెలంగాణ రైతన్నలు ఆత్మహత్యల పాలవుతుంటే, అవస్థలకు గురవుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, పంటల కొనుగోళ్లు, యూరియా సరఫరా, కరెంటు కోతలు ఇలా రాష్ట్ర రైతాంగం పూర్తి సంక్షోభం దిశగా పోతున్నదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేల్కొని రైతన్నల కష్టాల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నలు ఇంత అవస్థలు పడుతుంటే సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ రైతు వారోత్సవాలు, రైతు మేళాల పేరిట టైం పాస్ చేస్తున్నదన్నారు.ఎన్నికల ముందు 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చివరికి 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే చేసి రైతులను మోసం చేయడంతో అనేకమంది రైతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. రైతులను రెచ్చగొట్టి బ్యాంకుల నుంచి రెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలి, మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు రావడం లేదు కానీ రాహుల్ గాంధీకి మాత్రం ప్రతి నెల టంచనుగా డబ్బులు పడుతున్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ప్రెస్ క్లబ్ లో సమావేశం పెట్టి మరి రైతులకు రుణమాఫీ అంశంలో చర్చకు రావాలని రేవంత్ రెడ్డిని సవాలు చేస్తే పారిపోయిన పిరికిపంద అని కేటీఆర్ అన్నారు.ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అడ్రస్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రం, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ మళ్ళీ ఈ కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, పాముకాట్లు, వ్యవసాయ సంక్షోభం వంటి అన్ని సమస్యలు తిరిగి వస్తున్నాయి అన్నారు. వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి మూడేళ్ల లోపే మూడు లక్షల డెబ్బై వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ఎవరికి దోచి పెట్టిందని కేటీఆర్ ప్రశ్నించాడు. కనీసం ఎరువులు ఇవ్వడం చేతకాని ఎధవల సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని పంటల కొనుగోలును పక్కకు పెట్టి కమిషన్లు, కాంట్రాక్టుల పైననే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందన్నారు. రైతులు ఎండల్లో నిలబడి చక్కర వచ్చి పడిగాపులు పడి పడిపోతుంటే ఢిల్లీకి విమానాల్లో చక్కర్లు కొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇంత వ్యవసాయ సంక్షోభ పరిస్థితులు ఉన్నా రైతు మరణాలు కొనసాగుతున్న ఇప్పటిదాకా ఒక్క సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించిన పాపాన పోలేదన్నారు.

కాంగ్రెస్ పార్టీ బీజేపీ దేశంలో జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తుందన్నారు. బీజేపీ పార్టీ కూడా నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుల నిరసనతో వెనక్కి తగ్గిందని స్వయంగా ప్రధాన మంత్రి క్షమాపణ కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నాలుగు పంట సీజన్లు వచ్చినయి కానీ పండించిన పంటను కొనుగోలు చేయమన్న ప్రతిసారి రైతులకు కష్టాలే ఎదురవుతున్నాయని, కొనుగోలు కేంద్రాలు పెట్టక, పెట్టిన కొనుగోలు కేంద్రాలలో పంటను కొనుగోలు చేయక తీవ్రంగా అవస్థల పాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

ఈ సందర్భంగా రైతన్నల పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు సంతాపం ప్రకటించి రైతు మరణాల పాలైన రైతన్నలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు చేయాలని, రైతుల రుణమాఫీని సంపూర్ణంగా పూర్తి చేయడంతో పాటు రైతు భరోసా బకాయిలు చెల్లించాలని తీర్మానాలు చేశారు.

# జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

-3 పేజి తరువాయి
తరలించనున్నట్లు తెలిపారు. ముహూర్తం ప్రకారం అదేరోజు రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు తెలిపారు. చేప ప్రసాదం పంపిణీకి ఇప్పటికే ఫిషరీ డిపార్ట్మెంట్, ఎగ్జిబిషన్ గ్రౌండ్, పోలీస్ డిపార్ట్మెంట్, జీహెచ్ఎంసీ, ప్రభుత్వం పర్మిషన్ తీసుకున్నామని బత్తిని కుటుంబ సభ్యులు అమర్‌నాథ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, అనిరుధ్ గౌడ్, దుర్గా గౌడ్ మంగళవారం తెలిపారు.

సుమారు 180 ఏండ్లకు పైగా చేప ప్రసాదం పంపిణీ జరుగుతోందని, ఎక్కడా ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం వీల్?చైర్స్?తోపాటు అంబులెన్స్? సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు. రెండు శతాబ్దాలుగా బత్తిని కుటుంబం చేపప్రసాదం

పంపిణీ చేస్తోందని తెలిపారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాశ సంబంధ వ్యాధుల నివారణకు మృగశిర కార్తె ప్రవేశించిన ఘడియల్లో ఓ పదార్థాన్ని చేప ద్వారా నోటిలో వేస్తామని ఆయన పేర్కొన్నారు.

# తెలంగాణ సెక్యూరిటీ అడ్వైజర్‌గా రిటైర్డ్ డీజీపీ శివధర్ రెడ్డి బాధ్యతలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సెక్యూరిటీ అడ్వైజర్?(ూూ)గా రిటైర్డ్ డీజీపీ శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. 2026 మే 06వ తేదీన హైదరాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఛార్జ్ తీసుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయనను 3 సంవత్సరాల కాలానికి ూూగా నియమించింది.

SSAగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో శివధర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్ జూ వి.సి. సజ్జనార్ సహా పలువురు సీనియర్ పోలీస్ అధికారులు ఈ సందర్భంగా శివధర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. హోం డిపార్ట్‌మెంట్, పోలీస్ శాఖ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డీజీపీగా పదవీ విరమణ చేసిన బి.శివధర్ రెడ్డిని రాష్ట్ర భద్రతా సలహాదారు (ఎస్ఎస్ఏ)గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ పదవిలో ఆయన మూడేండ్లు కొనసాగనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల నిరోధం, రోడ్డు భద్రత తదితర కీలకమైన పోలీసింగ్ అంశాలపై ప్రభుత్వానికి ఆయన దిశానిర్దేశం చేస్తారు.





ఈ నియామకం ద్వారా శివధర్ రెడ్డికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) హోదాను కల్పించారు. ఆయనకు నెలకు రూ. 2.25 లక్షల గౌరవ వేతనంతో పాటు, నివాస భత్యం కింద మరో రూ.50 వేలు చెల్లించనున్నారు. అదనంగా ఒక ఓఎస్డీ, ప్రైవేట్ సెక్రటరీ, పీఏలతో కూడిన ప్రత్యేక సిబ్బందిని అధికారిక వాహనాన్ని ప్రభుత్వం కేటాయించింది. హోంశాఖ బడ్జెట్ నుంచి ఈ నియామకానికి సంబంధించిన ఖర్చులను భరించాలని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావును ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ సలహాదారుగా నియమించింది. ఈ మేరకు జీవో ఇచ్చింది. ఆయనకు రాష్ట్ర మంత్రి (మినిస్టర్ ఆఫ్ స్టేట్) హోదాను కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీహెచ్‌కు నెలకు రూ.లక్ష గౌరవ వేతనంతో పాటు, సొంత కారు వాడితే కన్వేయెన్స్ అలవెన్స్, ఇంధన ఖర్చులు, ప్రతి నెలా రూ. 50 వేల ఇంటి అద్దె భత్యం చెల్లించనుంది.

# రవీంద్ర భారతిలో యువ నాటకోత్సవం వేడుకలు ప్రారంభించిన మంత్రి వివేక్ వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న యువ నాటకోత్సవం వేడుకలను 2026 మే 06వ తేదీన ప్రారంభించారు మైనింగ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి. హైదరాబాద్ రవీంద్రభారతిలో మే 6,7, 8 మూడు రోజుల పాటు యువ నాటకోత్సవం వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి వివేక్.. తెలంగాణ సంగీత నాటక అకాడమీ చాలా సంవత్సరాల నుంచి ప్రదర్శనలు నిర్వహిస్తున్నదని అభినందించారు. సంగీత నాటక అకాడమీ రాష్ట్రంలో యువ ఆర్టిస్ట్ లకు ఎంతగానో ఉపయోగ పడుతుందని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధి, సంప్రదాయంలో భాగంగా సంగీత నాటకం ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. అలాంటి గొప్ప నాటకాన్ని యువతకు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. సమాజంలో నటన నటులను అత్యున్నత స్థాయికి తీసుకెళ్తుందన్నారు. ఇటీవల తమిళనాడు ఎన్నికల్లో విజయ్ విజయానికి తన నటన, రీల్స్ ఎంతగానో ఉపయోగపడిందని కొనియాడారు. యువ ఆర్టిస్టులకు యువ నాటకోత్సవం ఎంతగానో ఉపయోగపడుతుందని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కొత్త ఆర్టిస్టులు సమాజానికి పరిచయం అవుతారని అన్నారు.

## రెండేళ్లలో లక్షకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం...
### నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

-3 పేజి తరువాయి
కష్టపడితే ఫలితం ఉంటుందని.. ప్రతి ఒక్కరు కష్టపడి ఉద్యోగాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 65 ూూజ లు ఉన్నాయని...వాటి ద్వారా నిరుద్యోగులు స్కిల్స్ నేర్చుకుని ఉపాధి అవకాశాలు పొందొచ్చని అన్నారు. రాష్ట్రంలో మరో 120 కొత్త ూూజ లు రాబోతున్నాయని... 15 వేల నుంచి 20 వేల ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాలానికి అనుగుణంగా స్కిల్స్ అవసరమని.. అలాంటి స్కిల్స్ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అన్నారు ఎంపీ వంశీకృష్ణ. ప్రభుత్వం తరఫున మంచిర్యాల జిల్లాలో కూడా ఒక జాబ్ మేళా నిర్వహించాలని కోరుతున్నానని అన్నారు ఎంపీ వంశీకృష్ణ.

మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..యువత ను ప్రోత్సహించాలనే సంకల్పంతో ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పరిశ్రమల్లో జాబ్స్ కావాలంటే నైపుణ్యం ఉండాలని.. లేకపోతే పెంచుకోవాలి..అందుకే ముందుగా స్కిల్స్ నేర్చుకోవాలని అన్నారు.

టాస్క్ ద్వారా 4 వేల ఉద్యోగ అవకాశాలు ఇవ్వాళ కల్పించామని... షార్ట్ లిస్ట్ లో 1500 మంది ప్రస్తుతం ఉద్యోగాలు పొందారని అన్నారు. మంచిర్యాలలో కూడా జాబ్ మేళా నిర్వహిస్తామని...యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అన్నారు మంత్రి శ్రీధర్ బాబు.

## సీఎం కాన్వాయ్ కోసం ప్రజల పనులకు అడ్డుకోవద్దు...

-3 పేజి తరువాయి
నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం పర్యటనల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు సీవీ ఆనంద్. గంటల తరబడి వాహనాలు నిలిపివేయొద్దని స్పష్టం చేశారు. సీఎం కాన్వాయ్ కోసం ప్రజల పనులు అడ్డుకోవద్దని అన్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను ఆపొద్దని..నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకున్తమని అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఎయిర్‌పోర్టు దగ్గర ట్రాఫిక్ జామ్‌పై అసంతృప్తి వ్యక్తం చేశారు సీవీ ఆనంద్. ఈ సమావేశం ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు స్పష్టమైన ట్రాఫిక్ సూచనలు జారీ చేశారు సీవీ ఆనంద్. ట్రాఫిక్ బ్యూరో త్వరలో ఏర్పాటు చేస్తామని అన్నారు.కాన్వాయ్ సమయంలో పూర్తిగా ట్రాఫిక్ ఆపకుండా సింగిల్ లైన్ ప్లాన్ అమలు చేయాలని.. రద్దీ సమయాల్లో ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేయాలని అన్నారు. ఎయిర్‌పోర్టు పరిసరాల్లో అప్రమత్తంగా ఉండాలని... వర్షాకాలం లో వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని అన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఫీల్డ్‌లో ఉండి వెంటనే నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు సీవీ ఆనంద్.

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు

-3 పేజి తరువాయి
ప్రభుత్వ స్థలంలో ఉన్న ఈ స్కూల్‌లో ఏకంగా 120 శాతం ఫీజు పెంచడం దారుణమని మండిపడ్డారు. స్కూల్ కమిటీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు అక్కడి 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని, సత్య నాదెళ్ల వంటి ప్రముఖులు ఇచ్చే విరాళాలకు లెక్కలు లేవని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కవిత స్పష్టం చేశారు.

## తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా ప్రొఫెసర్ వెంకట నారాయణ

-3 పేజి తరువాయి
అన్యాయాలను ప్రశ్నించారు. తెలంగాణ వాదాన్ని బలంగా వినిపిస్తూ వచ్చిన ప్రొఫెసర్ వెంటక నారాయణను తెలుగు అకాడమీ చైర్మన్ పదవి వరించడం సముచితంగా భావిస్తున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఎంతో కాలంగా ఆశావహులు ఎదురుచూస్తున్న నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభమయింది. పార్టీ కోసం కష్టపడిన కీలక నేతలకు, సీనియర్లకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్లు, వైస్ చైర్మన్ల నియామకాలను చేపట్టిం. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుమారు 18 కార్పొరేషన్లు , ఏజెన్సీలకు పదవులను నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేలా ప్రభుత్వం ఈ పదవులను భర్తీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ పదవుల్లో నియమితులైన వారు బాధ్యతలు చేపట్టిన నాటి నుండి రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరికొన్ని నామినేటెడ్ పోస్టుల భర్తీకి సన్నాహాలు చేస్తున్నారు.

## హైదరాబాద్ లో బెంగాల్ నటి కి వేధింపులు.. నిందితుడు అరెస్ట్..



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో బెంగాల్ నటికి వేధింపులు ఎదురవ్వడం కలకలం రేపింది. బుధవారం ( మే 6 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. హైదరాబాద్ వచ్చిన ఓ బెంగాల్ నటి ప్రత్యూష పాల్ చార్మినార్ చూసేందుకు వెళ్లగా అక్కడ ఓ ఆకతాయి ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు వెంటనే అలర్ట్ అయిన ప్రత్యూష పోకిరీని పట్టుకుంది. ఈ క్రమంలో ఆకతాయికి దేహశుద్ది చేసి పోలీసులకు అప్పగించారు స్థానికులు.నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు పోలీసులు. అనంతరం నిందితుడికి ఏడు రోజుల జైలు శిక్ష విధించింది నాంపల్లి కోర్టు.

వెస్ట్ బెంగాల్ కు చెందిన నటి ప్రత్యూష పాల్ మే 2న కుటుంబసభ్యులతో కలిసి హైదరాబాద్ కు వచ్చారు. ఈ క్రమంలో చార్మినార్ సందర్శించిన నటి అక్కడి ఫుట్ పాత్ మీద వస్తువులు చూస్తుండగా అసభ్యంగా ప్రవర్తించాడు నిందితుడు.

ఇలాంటి ఆకతాయిల వల్ల హైదరాబాద్ పరువు పోతుందని అంటున్నారు స్థానికులు. చార్మినార్ లాంటి టూరిస్ట్ స్పాట్ కు ప్రపంచం నలుమూలల నుండి సందర్శకులు వస్తుంటారని.. ఇలాంటి ప్రాంతాల్లో ఆకతాయిలను కట్టడి చేసేలా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు స్థానికులు.

# డిగ్రీ విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఉచిత I-CET కోచింగ్ మాడ్యూల్ ప్రారంభం.. ఎక్కడంటే

హైదరాబాద్ పెన్ పవర్: కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిగ్రీ విద్యార్థులకు శుభవార్త తెలిపింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల కోసం ఉచిత I-CET కోచింగ్ మాడ్యూల్ ప్రారంభించినట్లు 2026 మే 06వ తేదీన ప్రకటించింది. ఈ కార్యక్రమం ద్వారా I-CET పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎటువంటి ఖర్చు లేకుండా మంచి కోచింగ్ అందించడమే లక్ష్యం అని ఈ సందర్భంగా కమిషనర్ ఎ. శ్రీదేవసేన తెలిపారు.

ఈ డిజిటల్ వేదికలో అపరిమిత ప్రాక్టీస్ సెషన్లు, పూర్తి స్థాయి గ్రాండ్ టెస్టులు, గత సంవత్సరాల ప్రశ్నపత్రాలు అందుబాటులో ఉంటాయి. వీటి ద్వారా విద్యార్థులు తమ చదువులో మెరుగుపడి, పరీక్షలకు బాగా సిద్ధమవ్వగలరు.

**అధికారిక వెబ్‌సైట్**

https://ccets.info

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఈ సమాచారాన్ని విద్యార్థులకు తప్పకుండా తెలియజేసి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేలా ప్రోత్సహించాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎక్కువ మంది విద్యార్థులు తెలుసుకునేలా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరాన్ని కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఐటీ అధికారి తెలియజేశారు.






02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వరంగల్ 90 రోజుల ప్రజాపాలన. - ప్రగతి ప్రణాళిక ఏనుమాముల మార్కెట్

హైదరాబాద్ పెన్ పవర్: 90 రోజుల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో తేదీ 6 మే 2026 బుధవారం రోజున. ' రైతు వారము 'వ్యవసాయ మార్కెట్ కమిటీ వరంగల్ (ఏనుమాముల) పల్లికాయ యార్డు నందు ఏర్పాటుచేసిన కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీమతి. శ్రీ సత్య శారద. జిల్లా కలెక్టర్ వరంగల్ వారిని పూల గుచ్చున్ను శ్రీ ఆర్ లక్ష్మణుడు అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాద్ వారు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడం జరిగింది

ఇట్టి కార్యక్రమం నందు మార్కెట్ నందు రైతులకు వ్యాపారస్తులకు మరియు ఇతర మార్కెట్ వ్యాపారస్తులకు ఏర్పాటుచేసిన కనీసం మౌలిక వసతులైన త్రాగునీరు క్యాంటీన్ విద్యుత్ రైతు విశ్రాంతి భవనము మరియు మరుగుదొడ్లు రైతుల కొరకు పత్తి యార్డు నందు మరియు గేటు2 నందు రూపాయలు 5బిలకు భోజన సదుపాయం ఏర్పాటు చేయడం వేసవికాలంలో రైతులకు మరియు ఇతర వ్యాపారస్తులకు ప్రతిరోజు యార్డుల యందు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరుగుతుంది ఏనుమాముల మార్కెట్ నందు నూతనంగా (100) లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ నందు (20). సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో హార్పొలియన్స్, ప్యాడి, క్లీనర్లు మాయిచ్చర్ , మీటర్లు మరియు ఇతర పరికరములు ఏనుమాముల మార్కెట్ నుండి సరఫరా చేయడం మరియు మార్కెటింగ్ శాఖ వారి శాఖా పరమైన కార్యక్రమాలు మరియు పథకాల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంనకు విచ్చేసిన వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ శాఖపరమైన కార్యకలాపాలు మరియు పథకాల గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా రైతులు మరియు రైతు ఉత్పత్తుల సంస్థ , (ట జూ శీ) కలిసి సమిష్టిగా ఏర్పడి వారి యొక్క అభివృద్ధి ప్రభుత్వం నుండి అందుతున్న సహాయం గురించి తెలియజేయడం జరిగింది తదుపరి రైతులను మరియు ఎఫ్ సి ఓ లను శ్రీయుత అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్ వారం మరియు శ్రీయుత అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాద్ వారు శాలువాలతో సత్కరించడం జరిగింది .

ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వరంగల్ శ్రీమతి డా,, సత్య శారద శ్రీయుత అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వరంగల్ అద అదనపు సంచాలకులు శ్రీయుత అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వరంగల్ శ్రీ గణేష్, సి ఆర్ లక్ష్మణుడు అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాద్ వారు శ్రీమతి కె సురేఖ జిల్లా మార్కెటింగ్ అధికారి వరంగల్ శ్రీమతి అనురాధ జిల్లా వ్యవసాయ అధికారి వరంగల్ శ్రీ ఆర్ మల్లేశం ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీ ఎస్ రాము కార్యదర్శి గ్రేడు. (2) శ్రీ జి రాజేందర్ ఎస్ అశోక్. సహాయ కార్యదర్శి బొమ్మినేని రవీందర్ రెడ్డి అధ్యక్షులు శ్రీ. మాడు రీ. దేవప్రసాద్ కార్యదర్శి వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఒ ఇండస్ట్రీస్. రాజేష్ డి కరాని చిల్లీస్ సెక్షన్ అధ్యక్షులు. బ్యాంకు అధికారులు ఇతర శాఖ అఆ అధికారులు రైతు సంఘం నాయకులు మరియు రైతులు ఎఫ్ సి ఓ లు హమాలీలు దడువాయిలు మార్కెట్ కమిటీ ఉద్యోగులు మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు .

## పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళామందించిన దాతలు

హైదరాబాద్ పెన్ పవర్: :శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో బుధవారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ కులస్తులు దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు . కాబట్టి పెద్దమ్మ గుడి నిర్మాణం కు

1) క్రీస్తు శేషులు బోయ రాముడు జ్ఞాపకార్థం వారి కుమారులు 101116 రూపాయలు
2) బొడ్డుపల్లి కుమ్మరి పెద్ద నాగన్న 12000 వేల రూపాయలు
3) క్రీస్తుశేషులు సూర గౌని నారాయణ గౌడ్ మాజీ సర్పంచ్ జ్ఞాపకార్థం10000 వేల రూపాయలు
4) క్రీస్తు శేషులు ఈ రపాగ పెద్ద కురుమన్న, క్రీస్తు శేషులు మియాపురం ఎల్లయ్య 8000 వేల రూపాయలు
5) క్రీస్తు శేషులు మాజీ సర్పంచ్ ఈరపాగ పెద్ద చెన్నయ్య జ్ఞాపకార్థం 10000 వేల రూపాయలు
6) క్రీస్తు శేషులు రాయినిపల్లి చంద్రశేఖర్ జ్ఞాపకార్థం 5116 రూపాయలు
7) క్రీస్తు శేషులు ఈర పాగా భగవంతు జ్ఞాపకార్థం 5116 రూపాయలు
8) కుమ్మరి నాగమణిం/కుమ్మరి గుండన్న జ్ఞాపకార్థం5000 రూపాయలు
9) క్రీస్తు శేషులు బొడ్డుపల్లి కుమ్మరి పెద్దఎల్లయ్య5116 రూపాయలు గ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూరగౌని భారతి ఎల్ల గౌడు ఉప సర్పంచ్ సామేలు సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు ప్రస్తుత వార్డు మెంబర్లు మాజీ సర్పంచ్ కృష్ణయ్య మాజీ సర్పంచ్ వరలక్ష్మి శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ దామోదర్ గౌడ్ మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు ఆంజనేయులు మండల జర్నలిస్ట్ శంకర్ నాయుడు పరుష రాముడు బోయ ఎల్ల స్వామి భీముడు తిరుపతయ్య ఈ రాముడు బాలస్వామి కుమ్మరి కృష్ణయ్య నాగమణి రాఘవేందర్ నరేష్ ఓంకార్ లోకేష్ మెంటపల్లి శ్రీనివాసులు జగతిభూషణ్ నాయుడు గోవిందు బాల్రాజ్ చింతలయ్య కుమ్మరి అశోక్ కురుమయ్య రాముడు కుమ్మరిపరుశరాముడు రాజు సురేష్ కుమ్మరి రఘు పురుషోత్తం కొండయ్య గారి రాఘవేందర్ కుమ్మరి గోపాల్ మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సాగు బాగు కోసం సంగ్రామం



హైదరాబాద్ పెన్ పవర్: 'పొలాలకు పోతూ, వస్తూ ఎదురుపడ్డోళ్లమంతా ఎదల దుఃఖం పంచుకుంటున్నాం' అని ఇటీవల గ్రామాల్లో పర్యటిస్తున్న సందర్భంగా పలుకరిస్తే, జంగిలప్ప అనే రైతు నాతో ఆవేదనను పంచుకున్నాడు. 'రైతుకు ఏమియ్యకున్నా పుర్‌స్తేగాని, కనీసంగా పట్టింపు కూడా లేదని అర్థమైనాక అనాథలతీరైతిమని, రెక్కల కష్టం తప్ప మరేపనీ ఎరుగని రైతు లోలోపల తల్లడిల్లిపోతడన్న' అంటూ ఇంజన్న అనే పేద రైతు జతకూడి చెప్తుంటే అక్కడున్న మా అందరిలో ఆవేదన కలిగింది. ఇప్పుడు ఏ ఊర్లో, ఏ రైతును పలుకరించినా ఆ రైతుల్లానే వేదనను వెళ్లగక్కుతున్నారు. వదిలించుకున్న వేదనను మళ్లీ తగిలించుకొని విలవిల్లాడిపోతున్నారు. తెగులంటుకున్న తెలంగాణల గ్రామాలన్నీ దిగులంటుకొని దినదిన గండంలా గడుపుతున్నాయి. ఏ పీడదినాలైతే మళ్లీ కలలో కూడా రాకూడదని పోరాడారో అవే కల్లంలోకి, అందరి పల్లెంలోకి వచ్చి పడ్డాయి. రెండున్నరేండ్లుగా రేవంత్ సర్కార్ రీతిలేని పనితీరు వల్ల, రాష్ట్ర పునాది రంగంలో పస్తుల విధానం పునరావృతమయ్యింది. దశాబ్దాల పోరాటం, తొమ్మిదిన్నరేండ్ల ప్రగతి విప్లవ ఫలాలు బాల నాగమ్మ కథ సినిమాలో మాయలఫకీరు నాగమ్మను మాయం చేసినట్లు అయిపోయాయి. నిజానికి దశాబ్దాల విధ్వంస, వివక్షా విధానాల బారినపడి అప్పులు తప్ప ఏవీ పండవని ఆశలు చాలించుకున్న సాగు రంగాన్ని సస్యశ్యామలం చేయటానికి కేసీఆర్ ప్రభుత్వం పడరాని పాట్లెన్నో పడింది. రాష్ట్ర ఏర్పాటుకు మునుపు వ్యవసాయం దండగ లాంటి అనేక మాటలు పాలకుల నోటి వెంటే వినీవినీ, నీళ్లు లేక, కరెంట్ రాక రాత్రీపగలూ సేను సెలకల కోసం చకోరపక్షుల్లా బతికిన రైతులు వ్యవసాయంపై విశ్వాసం వదిలేశారు. ఆశ, ఆత్మవిశ్వాసం ఆవిరైన అన్నదాతలు అప్పులు, ఆత్మహత్యలు భరించలేక సేద్యానికి సెలవని వలసల జీవితం ఎంచుకున్నారు. అలాంటి అభద్రతాభావంలో తలమునకలై ఉన్న రైతు లోకంలో విశ్వాసం వికసింపజేయటానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం సర్వశక్తులు వొడ్డింది. బీఆర్‌ఎస్ సర్కార్ తెలంగాణ చారిత్రక నేపథ్యం, భౌగోళిక స్థితిగతులు, సామాజిక అవసరాలపైనే ఆర్థిక నమూనాను రూపొందించుకొని అమలుపరిచింది. పునాదిలో ఆరోగ్యకర స్థితిని స్థిరపరచకుండా, ఉపరితలంలో ఏ ఆర్థిక నమూనాతో ఊరేగినా వొరిగేదేమీ ఉండదనే దృష్టికోణం కలిగిన సర్కార్ కాబట్టే రైతు సంక్షేమ పథకాలను అత్యంత ప్రాధాన్యంగా ఆచరించింది.తెలంగాణ వార్తలు సాగునీరు, విద్యుత్తు, విత్తన పంపిణీ, పంటల కొనుగోలు ఇలా అన్నింటా ప్రతి ఏటా ఏమరుపాటుతో నడుచుకున్నది. అయితే ఏడు దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమ పథకాల పేరిట అనుసరించిన మూస, మోస విధానాల వొరవడికి స్వస్తిపలికి వ్యవసాయరంగ శాశ్వత స్థిరీకరణకు లోతైన, మానవీయ నమూనాను కేసీఆర్ సర్కార్ సాగు రంగంలో అమలు చేసింది. గుండెల నిండా తెలంగాణ తప్ప మరే ధ్యాస లేని గుణమున్న సర్కార్ కాబట్టే చెరువుల నుంచి నదుల వరకు ఏ నీటిబొట్టునూ వదలకుండా వొడిసిపట్టి, వ్యవసాయానికి అనుసంధానించింది కేసీఆర్ ప్రభుత్వం. గోదావరి నుంచి కృష్ణా, తుంగభద్ర వరకు ఏ నది నీటినీ నిరుపయోగంగా కిందకు వదలకుండా కాళేశ్వరం మొదలు తుమ్మిళ్ల దాకా ఏయే ప్రాజెక్టులు, ఎన్నెన్నో ఇక్కట్లను దాటి, వ్యయప్రయాసాలకు వోర్చి కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందో మన కండ్లకు కనిపిస్తున్నాయి. ఎనిమిదేండ్లలో లక్షా 76 వేల కోట్లను ఒక్క సాగునీటి రంగం మీదనే ఖర్చు చేసి కోటిన్నర ఎకరాలకు సాగునీరు అందించిన సర్కార్ ఈ దేశంలో ఏదైనా ఉన్నదా? లక్షా 37 వేల కోట్లు ఖర్చు చేసి 7 వేల మెగావాట్ల నుంచి 19,464 మెగావాట్లకు స్థాపిత విద్యుత్తు సామర్థ్యాన్ని పెంచటమే కాదు, 6 లక్షల 87 వేల 500 కోట్ల ఆస్తులను విద్యుత్తు రంగంలో సృష్టించింది బీఆర్‌ఎస్ సర్కార్.

కల్లాల్లోనే రైతుల సంపద వడగండ్ల వానకు ఆగమైపోరాదనే దృఢసంకల్పంతో 4 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 24.73 లక్షల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యానికి నూతన గిడ్డంగులు నిర్మించటమే కాదు, లక్షా 35 వేల కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోలు చేసి రైతులకు ఆసరాగా నిలిచింది బీఆర్‌ఎస్ ప్రభుత్వం. రైతుబంధు, బీమా ఇలా ఎన్నో మానవీయ పథకాల అమలేకాదు, అడుగడుగునా రైతులకు అన్నీ తానై వెంట నిలిచింది.రేవంత్ సర్కార్ వచ్చిందే తడవుగా రాచి రంపా న పెట్టటానికి అన్నట్లు రైతుబంధుకు గండికొట్టి, నీటి ఇక్కట్లు, కరెంట్ కష్టాలకు తెరలేపింది. చివరికి పండించిన పంటనూ కొనకుండా రైతుల ఉసు రు పోసుకుంటున్నది. రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రె స్ ఇచ్చిన గ్యారెంటీలను గుర్తుచేసుకుంటే సీఎంతో ఏ బేతాళ మాంత్రికుడు కూడా తూగలేడు. ప్రతి మండలంలో అధునాతన మార్కెట్ యార్డ్ నిర్మాణంతో పాటు అనేక హామీలిచ్చి ఆదర్శ రైతు రాజ్యం తెస్తామని పాలకులు గొప్పలు చెప్పారు. కానీ రెండున్నరేండ్లలో పట్టించుకునే నాథుడే కరువై అనాథనైపోయాననే వేదనకు రైతు లోకాన్ని గురిచేశారు. ఎగ్గొట్టినా అసమర్థుడని తిట్టి వదిలేశారు. కానీ చివరికి రెక్కల కష్టాన్ని కూడా కొనకుండా వెక్కిరిస్తున్న కాంగ్రెస్ సర్కార్ తీరును మాత్రం రైతాంగం జీర్ణించుకోలేకపోతున్నది. కండ్లెదుటే కల్లాలన్నీ అల్లకల్లోలంగా మారిపోతున్నాయి.

ఇప్పుడు ఏ ఊరి రైతును కదిలించినా కండ్లల్లో నీళ్లు తిరుగుతున్నాయి. గ్యారెంటీలు ఎగ్గొట్టిందే కాకుండా, కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చినవన్నీ కూడా రేవంత్ సర్కార్ నిలిపేసింది. పైగా, వ్యవసాయ రంగంలో విధ్వంసక పాలనా నమూనాను అమలుపరుస్తున్నది. ఇలా ఒకవైపు రైతాంగాన్ని హింసిస్తూ, మరోవైపు ఈనెల 4 నుంచి రైతు వారోత్సవాల పేరిట అసత్యాల దంభాచారానికి ఒడిగట్టిన సర్కార్ గాయం మీద యాసిడ్ పోసినట్లుగా రైతులను ఎగతాళి చేస్తున్నది. అందుకే పొలాలకు పోయే తొవ్వల్లో ఏ ఇద్దరు రైతులు ఎదురుపడ్డా దిగులు పంచుకుంటున్నారు. మన సేద్యం కోసం సంగ్రామం తప్ప మరో మార్గం లేనేలేదు. దానికోసమే నేడు వరంగల్‌లో బీఆర్‌ఎస్ రైతు సంగ్రామ సదస్సుతో శంఖారావం పూరిస్తున్నది.

### జనవాహిని లో వినతల స్వీకరించిన

## మున్సిపల్ కమిషనర్

హైదరాబాద్ పెన్ పవర్: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలోని జిల్లా పరిషత్ అతిథి గృహంలో బుధవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమానికి ప్రజల సమస్యలపై అర్జీలను మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, ఎంపీడీవో కొండలరావు లు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు చంద్రరావు,బొద్దపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులు అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి.

**ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐూ×ాఖ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్**

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్రంలో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు ఆరోగ్య కార్డుల జారీలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, న్యాయవాదుల సంక్షేమం కోసం అదనపు నిధులను కేటాయించి 2019 తర్వాత ఎన్ని రోజులు అయినా న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐూ×ాఖ) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి డిమాండ్ చేస్తూ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

తెలంగాణ స్టేట్ అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా 2019 నుండి ఆరోగ్య కార్డులు కొత్తగా నమోదైన వేలాది మంది న్యాయవాదులకు ఇంకా ఈ కార్డులు అందలేదని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల న్యాయవాదులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని

మామిడి వెంకట్ రెడ్డి గారు తెలిపారు.

ఆరోగ్య కార్డుల అందరికీ జారీ చేయాలని,బార్ కౌన్సిల్ మరియు బార్ అసోసియేషన్ల నుండి జాబితాలను సేకరించి, అర్హులైన న్యాయవాదులందరికీ కార్డులు అందజేయాలి. చనిపోయిన న్యాయవాదుల పేర్లు ఇంకా జాబితాలో ఉండటం వల్ల నిధులు వృధా అవుతున్నాయి. ప్రతి ఏటా బార్ కౌన్సిల్ జాబితాను సరిచూసి ప్రీమియం చెల్లించాలి. ప్రస్తుత బీమా పరిమితి రూ. 2 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచాలి.ఆరోగ్య బీమాను న్యాయవాదుల తల్లిదండ్రులకు కూడా వర్తింపజేయాలి.రాష్ట్ర వెల్ఫేర్ ట్రస్టుకు అదనంగా రూ. 400 కోట్లు కేటాయించాలి. అలాగే, గత 20 ఏళ్లుగా ప్రభుత్వం ఎటువంటి గ్రాంట్లు ఇవ్వలేదని, ఇప్పటికైనా ఏడాదికి కనీసం రూ. 10 కోట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

న్యాయవాదుల సంక్షేమం కోసం బార్ కౌన్సిల్ సభ్యులు, అన్ని బార్ అసోసియేషన్లు ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా గౌరవ అధ్యక్షులు కుక్క దువా సోమయ్య, అధ్యక్షులు బొల్లెపల్లి కుమార్, ఉపాధ్యక్షులు తడ్కా మోహన్, పాల్వంచ జగతయ్య, ఎండి నిహాల్, సహాయ కార్యదర్శి సీసా శ్రీనివాస్, శ్రీహరి, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, జిల్లా కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, పిడుగు ఐలయ్య ,మల్లేష్ ,ఎండి హమీద్, తదితరులు పాల్గొన్నారు.

# పెట్లోజు వెంకటాచారి స్మారక పురస్కారం అందుకున్న దరువు అంజన్న

- అంజన్న కళారంగానికి చేసిన సేవ ఎంతో గొప్పది: విమలక్క
- ప్రజా వాగ్గేయకారుడు దరువు అంజన్న : ప్రీతం
- నిస్వార్థ సామాజిక సేవకుడు అంజన్న:
- ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:** కవులు కళాకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఏడవ వార్షికోత్సవం సందర్భంగా కవి హృదయం సాహిత్య వేదిక వారిచే అభ్యుదయ కవి ఆదర్శ ఉపాధ్యాయుడు శ్రీ పెట్లోజు వెంకటాచారి స్మారక పురస్కారం 2026 కు గాను ప్రజా వాగ్గేయకారుడు, తెలంగాణ ఉద్యమ నేత తెలంగాణ ప్రభుత్వ టూరిజం మరియు సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్నకు అరుణోదయ సంస్కృతిక సమస్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశాడని ముఖ్యంగా కళారంగానికి ఎంతో సేవ చేశారు అని కొనియాడారు.

విశిష్ట అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ దరువు అంజన్న సమాజానికి నిస్వార్థంగా ఎంతో సేవ చేశాడని అతని సేవలను కొనియాడారు. తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కాళ్లకు గజ్జె కట్టి బహిరంగ వేదికలపైన అంజన్న పాడుతుంటే చూసి మురిసే వాడినని ఇప్పుడు ఈ పురస్కారం అందుకోవడంలో నేను భాగస్వామ్యం కావడం సంతోషమని అన్నారు.

దళిత కళామండలి జాతీయ అధ్యక్షుడు మాస్టర్ జి మాట్లాడుతూ దరువు అంజన్న గత 30 సంవత్సరాలుగా నాకు తెలుసునని మా గజ్వేల్ ప్రాంత వాసేనని చిన్నప్పటినుండి అంజన్న సమాజానికి ఎంతో సేవ చేసాడని అందుకే అంజన్న చాలామందికి ఆదర్శం అని కొనియాడారు.

తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పద్మాచారి మాట్లాడుతూ అంజన్న లాంటివారు మా విశ్వకర్మ సమాజంలో జన్మించడం హర్షించదగ్గ విషయమని, అంజన్న సేవలు విశ్వకర్మ సమాజానికి ఎంతో అవసరమని అన్నారు. తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్ మాట్లాడుతూ ఈ రోజుల్లో దరువు అంజన్న లాంటి నిస్వార్థ ఉద్యమకారుడు చాలా అరుదు అని అంజన్న లాంటివాళ్ళు రేపటి సమాజానికి ఎంతో అవసరమని ఆశాభావం వ్యక్తం చేశారు. కవి హృదయం సాహిత్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వర చారి మాట్లాడుతూ మా నాన్నగారైన పిట్లోజు వెంకటాచారి స్మారక పురస్కారం 2026 కు గాను ప్రజా వాగ్గేయకారులు అయినా దరువు అంజన్నకు ఇవ్వడం నాకు సంతోషాన్ని కలగజేసిందని అన్నారు.

పురస్కార గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ పెట్లోజు వెంకటాచారి స్మారక పురస్కారానికి నన్ను ఎంపిక చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని ఈ పురస్కారంతో ఈ సమాజం పట్ల కళల పట్ల నాకు ఎంతో బాధ్యత పెరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు నర్సిరెడ్డి, ప్రముఖ కవి కళాకారులు జీ. వై కృష్ణ సంగీత దర్శకులు సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆదాని ఆస్తుల కాపాలదారుడు నరేంద్ర మోడీ..



సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి..

**హైదరాబాద్ పెన్ పవర్:** అంబానీ, ఆదాని, కార్పొరేట్ల ఆస్తులని కాపాడటమే నరేంద్ర మోడీ కర్తవ్యమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలని, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు రావి నారాయణ రెడ్డి చౌరస్తాలో మండల కార్యదర్శి అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమానికి ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుంటే పోలీసులు అడ్డుకోవడంతో ఇరువురికి మధ్య తోపులాట చోటుచేసుకుంది పెట్టకేలకు సీపీఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ దేశంలో సామాన్య నిరుపేద ప్రజలు అధిక ధరలతో గ్యాస్ సంక్షోభంతో సతమతమవుతున్న సందర్భంలో గుజరాత్ వ్యాపారస్తుల ఆస్తులను పెంచడం కోసం నిత్యవసర వస్తువుల పైన పెట్రోల్ డీజిల్ పైన గ్యాస్ పైన ధరలు పెంచి సామాన్యుల పైన అధిక భారం వేసారని మండిపడ్డారు. యుద్ధం సాకుతో దేశ ప్రజలకి తీరని అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా అనుకున్నట్లుగానే ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత ధరలను పెంచారని ఇది కార్పొరేట్లకు ఆస్తులను పెంచడం కోసమే అని మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలియజేస్తుంటే పోలీసులు అడ్డుకోవడం విడ్డూరమని ప్రజలని ప్రజా ఉద్యమాలని ఎంత అణిచివేయాలని చూసిన రెట్టింపు ఉత్సాహంతో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వెంటనే పెంచిన గ్యాస్ ధరలను పెట్రోల్ డీజిల్ ధరలని నిత్యవసర వస్తువుల ధరలని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అబ్దుల్లాపూర్మెట్ మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, బిఓసి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, మండల కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు పొన్నాల యాదగిరి, కాటీ అరుణ, వట్టి నవనీత, పేరాల గోపి, సైదులు ముదిరాజ్, డవుల రాములు, మంగలిపల్లి రవి,నరసింగం సుధాకర్, అశోక్, అనిల్, క్రాంతి ప్రియ, అన్నపూర్ణ, సుమలత, వీణ, రవళి, పాండు, నాగమణి, నిలా, కావేరి శోభన్, సిపిఐ, విద్యార్థి, మహిళ, యువజన, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావు





**హైదరాబాద్ పెన్ పవర్:** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం టేక్మాల్: సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, నామినేటెడ్ పదవులు సొసైటీలో తగదని పీఏసీఎస్ చైర్మన్ యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. 597జీవోపై రాష్ట్ర వ్యాప్తంగా హైకోర్టును ఆశ్రయించడంతో పాత పాలకవర్గాన్నే కొనసాగించాలని తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లా సొసైటీ అధికారుల ఉత్తర్వుల మేరకు చైర్మన్ గా యశ్వంత్ రెడ్డి, పాలకవర్గం బాధ్యతలను స్వీకరించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీలు రాజకీయ పునరావాస కేంద్రాలు కావని, కేవలం రైతుల ప్రయోజల కోసమే పని చేయాలని అన్నారు. నామినేట్ పద్దతిలో పదవులను కట్టబెడితే సొసైటీలు నిర్వీర్యమవుతాయన్నారు. అవసరమైతే సొసైటీలకు ఎన్నికలు నిర్వహించాలి తప్ప నామినేట్ పద్దతి సరైంది కాదన్నారు. రైతుల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకత ఉన్న కారణంగా ఎన్నికలు నిర్వహిస్తే ఓడిపోతామనే భయంతోనే తెరపైకి నామినేటెడ్ ప్రస్తావనను తీసుకువచ్చిందన్నారు. రైతుల సభ్యత్వంతో కొనసాగుతున్న సొసైటీల్లో నామినేటెడ్ పదవులకు స్థానం లేదన్నారు. అధికారుల పాలనలో కనీసం రైతులు రుణాలు పొందడం కూడా కష్టంగా ఉంటుందన్నారు. వరి కోతల సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా తనను సంప్రదించాలని సూచించారు. తమ పాలకవర్గం సహకారంతో మరింత ముందుకెళ్తామన్నారు. పాలకవర్గం పూర్తి స్థాయిలో సహకరిస్తే గతంలో నిలిచిపోయిన సొసైటీ పెట్రోల్ పంపును మళ్లీ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సొసైటీల న్యాయం కోసం పోరాడిన అడ్వకేట్ బుచ్చిరెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు శ్రీశైలం, శ్రీరాములు, చందర్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, మాజీ జడ్పీటీసీ ముక్తార్, మాజీ ఎంపీటీసీ సిద్దయ్య, మాజీ సర్పంచ్ లు సత్యనారాయణ, సాయిలు, శ్రీనివాస్, నాయకులు అడివప్ప, సలీం, భాస్కర్, శ్రీనివాస్, సీఈవో వేణుగోపాల్, సాయిలు, రైతులు, తదితరులు ఉన్నారు.

# పాఖాల సరస్సు సందర్శన అక్షర విద్యార్థులు



**హైదరాబాద్ పెన్ పవర్:** :బాలాజీ విద్యాసంస్థలలో భాగమైన బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ సమ్మర్ క్యాంప్ విద్యార్థులను బుధవారం నాడు పాఖాల సరస్సు సందర్శన కై తీసుకెళ్లడం జరిగిందని బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. వనజ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి తెలిపారు. కాకతీయుల పాలనలో నిర్మించబడిన ఒక మానవ నిర్మిత సరస్సుగా పాఖాల మారిందని,ఈ సరస్సును కీ.శ.1213లో కాకతీయ రాజు గణపతిదేవుడు నిర్మించడం జరిగిందని ఈ సరస్సు నీటిని త్రాగు, సాగునీటి అవసరాల కోసం వాడుకోవడం జరుగుతుందని విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఖాల సరస్సు యొక్క చరిత్రను వివరించడం జరిగింది. ఈ అభయారణ్యంలో ఎక్కువగా వణ్యప్రాణులు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఖాల సరస్సు సహజ సౌందర్యం, మరియు ప్రశాంతమైన పరిసరాలు, నిశ్శబ్ద క్షణాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పార్కులు కాసేపు సరదాగా ఆటలతో కాలక్షేపం చేశారు. ఈ విహార యాత్రలో బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్.జ్యోతి,అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ జి. భవాని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్సై

హైదరాబాద్ పెన్ పవర్:



పిట్లం: క్రికెట్ బెట్టింగ్, గంజాయి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పిట్లం ఎస్సై ఆంజనేయులు హెచ్చరించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని, చట్టం ముందు అందరూ సమానమే అన్నారు. ప్రజలు చట్టాన్ని గౌరవించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్లకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందజేయాలని సూచించారు.

# అస్మత్ పూర్ లో వైభవంగా అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ..

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి..



**రంగారెడ్డి జిల్లా, పెన్ పవర్:** మంచాల మండలం అస్మత్ పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో అభయాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం, ఆలయానికి వెళ్లిన ఎమ్మెల్యే మల్ రెడ్డి. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతనంగా ఏర్పడి, ప్రగతిపథంలో సాగుతున్న అస్మత్ పూర్ గ్రామంలో ఆంజనేయస్వామి ఆశీస్సులతో... ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని వేడుకున్నట్లు ఆయన చెప్పారు. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పల్లెలు పుట్టినిల్లులాంటివని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల నమ్మకాలను గౌరవించేలా పండుగలు, ఆలయాల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంథని శివ యాదవ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు....




**హైదరాబాద్ పెన్ పవర్:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా అభిమానులు, కార్యకర్తలు మరియు నాయకులు సమక్షంలో జన్మ దిన వేడుకలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, డిసిసి మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , టిపిసిసి ప్రొటోకాల్ వైస్ చైర్మన్ బొంగునూరి కిశోర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు అంజలి యాదవ్, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు , జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మీ, మాజీ కార్పొరేటర్లు, సర్పంచ్లు, అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు భారీఎత్తున పాల్గొన్నారు.

# వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కల్వకుంట్ల తారక రామారావు



**హైదరాబాద్ పెన్ పవర్:** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానమును ఈ రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర సమితి (టి.ఆర్.ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె.టిఆర్) సందర్శించారు. శ్రీ కె.టి.ఆర్ వెంట మాజీ మంత్రులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీమతి సత్యవతి రాథోడ్, ఎం.పి శ్రీ వద్దిరాజు రవిచంద్ర, ఎం.ఎల్.ఏలు శ్రీ దాస్యం వినయభాస్కర్, శ్రీ తాటికొండ రాజయ్య, శ్రీ వొడితల సతీష్, శ్రీమతి మాలోతు కవిత తదితరులున్నారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ కె.టి.ఆర్ గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభం, మంగళవాద్యాలు, వేదస్వస్తితో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ కె.టి.ఆర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో వేదపండితులు, అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## రైతుల కష్టాల పట్టడం లేదు

**వరంగల్ పెన్ పవర్:** వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలేశారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించ లేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపిం చారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేత లను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

## క్రిషాంక్ కు బెయిల్

**హైదరాబాద్ : పెన్ పవర్:** బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.

## చింతల్ లో సంచలనంగా మర్డర్

**హైదరాబాద్ : పెన్ పవర్:** హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంచలనంగా మారింది. హత్య జరిగిన తీరు తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సహజీవనం చేస్తున్న వ్యక్తిని అత్యంత కిరాతకంగా నిద్రలోనే పరలోకానికి పంపేశారు తల్లి,కొడుకులు. శవాన్ని మాయం చేసే క్రమంలో ఇంటి ఓనర్‌కు అనుమానం రావడంతో పోలీసులకు చిక్కారు. దీంతో మొత్తం మర్డర్ స్కెచ్ బయటపడింది. చింతల్ అంబేద్కర్ నగర్‌లో శివారెడ్డి అనే వ్యక్తితో పదేళ్ల క్రితం గార్లపల్లి అరుణకు పరిచయం ఏర్పడింది. బాలానగర్‌లోని సూర్య ఇంజనీరింగ్ వర్క్స్‌లో ఇద్దరూ పని చేస్తుండగా ఏర్పడిన పరిచయం కాస్తా, సహజీవనం వరకూ వెళ్లింది. గత పదేళ్లుగా ఇద్దరూ కలిసే ఉంటున్నారు. శివారెడ్డితో పరిచయానికి ముందే అరుణకు, సాయిరత్నం అనే కొడుకున్నాడు. తల్లి,కొడుకూ వాళ్లు ఉంటున్న ఇంట్లోనే శివారెడ్డికి ఆశ్రయం కల్పించారు. అలా బాలానగర్ సమీపంలో ఒకే ఇంట్లో ఉంటున్న ముగ్గురూ ఇటీవల చింతల్ అంబేద్కర్ నగర్‌కు ఇల్లు మారారు. రోజూ మద్యం సేవించే అలవాటున్న శివారెడ్డి , తప్పతాగి ఇంటికొచ్చి అరుణను , ఆమె కుమారుడు సాయిరత్నాన్ని విపరీతంగా వేధించేవాడు. మానసికంగా , శారీరకంగా చిత్రహింసలకు గురిచేసేవాడు. అలా శివారెడ్డి వేధింపులు భరించలేని తల్లి, కొడుకులూ కలసి శివారెడ్డిని హతమార్చేందుకు ప్లాన్ చేశారు. హత్య చేయాలనుకున్న నాటి నుంచి పక్కా ప్లాన్‌తో ముందుకెళ్లారు తల్లీ , కొడుకులు . ముందుగా యూట్యూబ్ వీడియోలను చూసిన కొడుకు సాయిరత్నం, శివారెడ్డిని ఎలా చంపాలనేది ప్లాన్ చేశాడు. యూట్యూబ్ వీడియోల తల్లికి చూపించిన హత్యకు ప్లాన్ చెప్పాడు. గూగుల్ సహాయంతో కత్తి ఎక్కడ కొనాలి, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలనేది రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకున్నారు. అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేసేందుకు ఈనెల 3వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత, రోజూ మాదిరి తప్పతాగి ఇంటికొచ్చిన శివారెడ్డికి ఏమాత్రం అనుమానం రాకుండా , భోజనం పెట్టి పడుకోబెట్టారు. గాఢ నిద్రలో ఉన్న సమయంలో అప్పటికే కొనుగోలు చేసిన మటన్ కత్తితో, ఒకరు పట్టుకోగా, మరొకరు అత్యంత కిరాతకంగా గొంతు కోశారు. శివారెడ్డి ప్రాణాలు కోల్పోయాడని నిర్ధారించుకున్న తరువాత శవాన్ని సంచిలో మూటకట్టి, తరలించే క్రమంలో స్థానికులకు, ఇంటి యజమానికి అనుమానం రావడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన జీడిమెట్ల పోలీసులు, మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం రిపోర్టు తరువాత నిందితులను తమ స్టైల్‌లో విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. గూగుల్ ఉపయోగించి, హత్యకు ప్లాన్ వేసినట్లు, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలో కూడా గూగుల్ మ్యాప్స్ ద్వారా స్కెచ్ వేసినట్లుగా నిందితులు అంగీకరించారు. మంచి కోసం ఉపయోగించే గూగుల్ టెక్నాలజీని ఇలా హత్యల కోసం వాడేస్తుండటం పోలీసులకు సైతం షాకిచ్చింది.

## లోపాలను ఎత్తి చూపడమే జర్నలిజం

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య 100వ వార్షికోత్సవ కాంగ్రెస్ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం హాజరయ్యారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 3 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడియా బలంగా వుండాలని.... 'ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని తెలిపారు. లోపాలను నిర్భయంగా ఎత్తిచూపడమే పత్రికల ఉద్దేశ్యమని..., ఇటీవల కాలంలో ఈ 'నిర్భీతి'కి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేతను ప్రశ్నించే స్వతంత్ర మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దేశద్రోహం, యుఎపిఎ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. . సమాచార ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా వాస్తవాలను బయటకు రాకుండా చేసే ప్రయత్నంలో భాగమేనని... . జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు ఆన్‌లైన్ వేధింపులు పెరిగాయని, ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన అంశాలపై వార్తలు రాసే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. మారుతున్న సాంకేతిక కాలంలో జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, డిజిటల్ యుగంలో వార్తా సేకరణలోని సాధకబాధకాలు వంటి అంశాలపై చర్చించనున్నట్టు సిల్వేరి శ్రీశైలం తెలిపారు. భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు ఒక దిశానిర్దేశం చేయనున్న ఇలాంటి అత్యున్న త స్థాయి సదస్సులో పాల్గొనడం ద్వారా లభించే అనుభవం, మన దేశంలో బాధ్యతాయుతమైన, పారదర్శకమైన జర్నలిజాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది ఆయన అన్నారు. పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, సమాచారం తెలుసుకోవాలనే పౌరుల ప్రాథమిక హక్కు. పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత గురించి చర్చిస్తున్న తరుణంలో, భారతీయ మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను, సాధించిన విజయాలను ఈ అంతర్జాతీయ వేదికపై వినిపించే అవకాశం దక్కడం తెలుగు జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలానికి దక్కడం విశేషం. ఇది వ్యక్తిగత గౌరవమే కాకుండా, మన దేశ జర్నలిస్టులందరికీ దక్కిన గుర్తింపుగా భావిస్తున్నట్టు ఔజఏఎ కార్య వర్గం తెలిపింది. జర్నలిస్టుల హక్కులు, వారి భద్రత, స్వయంప్రతిపత్తిని కాపాడటమే లక్ష్యంగా ఈ అంతర్జాతీయ ఫోరమ్ ప్రధాన ఉద్దేశం. ఈ సమావేశాల్లో 140 దేశాల నుండి జర్నలిస్టుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. 1972లో స్థాపించబడిన ఔజఏఎ దేశంలో నైతిక బాధ్యతాయుతమైన జర్నలిజం కోసం, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది. సిల్వేరి శ్రీశైలం 2018 నుంచి 2021 వరకు ఔజఏఎ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆ సమయంలో రాజేంద్ర ప్రభు, ఎన్.డి. త్రిఖా వంటి దిగ్గజ జర్నలిస్టుల మార్గదర్శకత్వంలో పత్రికా స్వేచ్ఛ కోసం, పని చేసే జర్నలిస్టుల ప్రాథమిక హక్కుల కోసం ఆయన పోరాడారు. ప్రస్తుతం ఆయన ఛానల్‌లో సెంట్రల్ డెస్క్ ఇన్ఛా ర్జ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా బల్క్ డ్రగ్ కుంభకోణం, మిలిటరీ డైరీ ఫామ్ అవకతవకలు, ఆర్మీ రిక్రూట్‌మెంట్ స్కామ్, ఃఆఒ బాడీ ఆర్మర్ ప్లేట్ల వ్యవహారం మరియు మిధాని ( ఫర్నేస్ కొనుగోలు స్కామ్ వంటి వాటిపై ఆయన చేసిన రిపోర్టింగ్ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది.

## తెలంగాణలో నామినేటెడ్ పదవుల భర్తీ!

**హైదరాబాద్, మే 6 పెన్ పవర్:** తెలంగాణలో అధికారం చేపట్టిన నాటి నుండి పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చింది. ఎన్నాళ్లగానో ఆశావహులు ఎదురుచూస్తున్న ఈ పదవులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోక్షం కల్పించింది. రాష్ట్రంలోని వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను, సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నియామకాలకు సంబంధించిన వివరాలను టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అధికారికంగా ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడిన నేతలకు, సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేస్తూ ఈ పదవుల పంపకం జరిగినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వం తాజాగా ప్రకటించిన జాబితాలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా వెనుకబడిన తరగతులు (ఃఅ), అగ్రవర్ణాలలోని వివిధ సామాజిక వర్గాల కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించడం ద్వారా క్షేత్రస్థాయిలో రాజకీయ బలాన్ని పెంచుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన తెలంగాణ తెలుగు అకాడమీ చైర్మన్‌గా ప్రొ. వెంకటనారాయణ నియమితులయ్యారు. అలాగే, న్యాయపరమైన, పాలనాపరమైన అంశాలతో ముడిపడి ఉన్న తెలంగాణ గ్రామ పంచాయతీ ట్రైబ్యునల్ చైర్మన్‌గా సూదిని రామిరెడ్డిని ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ ట్రైబ్యునల్‌లో సభ్యులుగా నగులూరి కృష్ణకుమార్, బూసా వేణుగోపాల్‌లకు అవకాశం దక్కింది. ఇక వివిధ కులాల కార్పొరేషన్లకు చైర్మన్లను ప్రకటించారు. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ : బస్వరాజ్ శ్రీనివాస్‌మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్ : బొమ్మ శ్రీరామ్‌యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్ : ఎం. రఘునాథ్ యాదవ్‌కమ్మ కార్పొరేషన్ చైర్మన్ : బండి రమేష్‌వెలమ కార్పొరేషన్ చైర్మన్ : జువ్వాది నర్సింగ్‌రావుపద్మశాలి సహకార కార్పొరేషన్ చైర్మన్ : గూడూరు శ్రీనివాస్‌గీత కార్మికులు, చేనేత, వాషర్‌మెన్ వంటి వృత్తి గిరాకీ ఉన్న సామాజిక వర్గాలకు కూడా ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. గీతకార్మికుల కార్పొరేషన్ చైర్మన్ : మోతుకూరి చంద్రశేఖర్ గౌడ్‌చేనేత అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ : దూదెం వెంకటరమణవాషర్‌మెన్ కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ : దాసరిరాజు అజయ్ కుమార్‌వడ్డెర సహకార కార్పొరేషన్ చైర్మన్ : గుంజ రేణుక నారాయణవాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ చైర్మన్ : గట్టు తిమ్మప్పవీటితో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్‌గా కొల్లె సరిత, లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా చరణ్ కౌశిక్ యాదవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. మరికొన్ని విభాగాల్లో.. పెరిక సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా దొంగారి వెంకటేశ్వర్లు, మేర సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా సంగా వెంకటరాజం, భట్టరాజ కోఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ చైర్మన్‌గా సీహెచ్ బాలరాజు నియమితులయ్యారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రేణిగుంట శాఖా గ్రంథాలయం నందు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**హైదరాబాద్ : పెన్ పవర్:** రేణిగుంటలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలను. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. రేణిగుంట శాఖ గ్రంథాలయం నందు నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ తరగతుల సందర్శించినచైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు ముఖ్య అతిథులు గా పాల్గొని ప్రసంగించారు . చైర్మన్ గురువారెడ్డి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడు సారథ్యంలో మంత్రివర్యులు లోకేష్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహిస్తున్నాం అన్నారు ఈ శిబిరాల ద్వారావిద్యార్థులకు పుస్తక పఠనం నాయకత్వ లక్షణాలు మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దడం కథలు చెప్పడం, , యోగ, స్పోకెన్ ఇంగ్లీష్, జనరల్ నాలెడ్జ్ డ్రాయింగ్ పరిసరాలను ఏ విధంగా శు భ్రంగా ఉంచుకోవాలో విధానాన్ని కంప్యూటర్ పరిజ్ఞానం యోగా ధ్యానం తదితర అంశాలను నేర్పిస్థామని తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శిబిరం కూటమి ప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేసింది అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని వారి సృజనాత్మకతను వెలికి తీయాలని లక్ష్యముతో మీ మేధాశక్తిని పెంచే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోంది అన్నారు ఈ యొక్క శిబిరాలను విద్యార్థులు 5వ తరగతి నుండి పదవ తరగతి వరకు ఉన్నవారు వినియోగించుకొని తమ యొక్క నైపుణ్యాన్ని పెంచుకోవాలని చైర్మన్ పిలుపునిచ్చారు గ్రంథాలయాల అనేటివి సరస్వతి దేవి నిలయాలు మీకు విజ్ఞానాన్ని పెంపొందించే జ్ఞానబండాగారాలు అన్నారు గత ప్రభుత్వాలు రాజకీయ నాయకులను విదేశాలకు పంపింది చూసాం మరి ఈరోజు విద్యా మంత్రినారా లోకేష్ విదేశాల్లో విద్యా వ్యవస్థ పై అధ్యయనం చేయడం కోసం ఉపాధ్యాయులను ఒక బృందం గా ఏర్పాటు చేసి విదేశాలకు పంపి అక్కడ ఉన్నటువంటి విద్యా వ్యవస్థను వారు అధ్యయనం చేసి అక్కడ ఉన్నటువంటి ఆలోచనలను తీసుకొచ్చి మీకు నేర్పించే విధంగా నిర్ణయం తీసుకొని వారు ఉపాధ్యాయుని పంపడం వారికి విద్య లయాలపై ఉన్నటువంటి ఆలోచన అదే విధంగా మెరుగైనటువంటి విద్యను ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నేర్పించాలని లక్ష్యంతో పనిచేస్తున్న మంత్రివర్యులు నారా లోకేష్ అనే




విషయాన్ని మీకు తెలియపరుస్తున్నామన్నారు దానికి నిదర్శనమే ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లలో మంచి మార్కులు ఉత్తీర్ణత సాధించడం నిదర్శనం అన్నారు గ్రంథాలయాల ద్వారా కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయి ఎందరో ఐఏఎస్ నుండి టీచర్ వరకు ఉద్యోగ అవకాశాలు పొందారు అటువంటి గ్రంథాలయాలని మీరు కూడా విద్యార్థి దశ నుంచే గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం వైపు మొగ్గుచూపి క్రమశిక్షణతో సమాజంలో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాల అనే ఆశయంతో ఈ వేసవివిజ్ఞాన శిబిరాలను కూటమిప్రభుత్వం ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా రేణిగుంట్ల గ్రంథాలయాన్ని స్థానిక నాయకులు మరియు శాసనసభ్యుల సహకారంతో పాఠకులకు ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేస్తాం అని గురువారెడ్డి అన్నారు. సీనియర్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జ్ సుబ్రమణ్యం రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను పాఠకులకు అనుకూలంగా తీసుకువచ్చి బాగా అభివృద్ధి చేయాలని యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలని విద్యార్థులు వాడుకోవాలని కోరారు క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాథ్ ఈ యొక్క వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రభుత్వం మంచి ఆలోచనతో ఏర్పాటు చేయడం జరిగింది అటువంటి శిబిరాలను విద్యార్థులు ఉపయోగించుకుని మంచి పౌరులుగా తీర్చిదిద్దబడాలని ఆశిస్తున్నామన్నారు అదేవిధంగా గ్రంథాలయా భవనం పై కప్పు పాడయినందువల్ల రిపేరు చేయాలని కోరారు పట్టణ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం సదుద్దేశంతో ఈ యొక్క వేసవిలో పిల్లలకు ఈ కార్యక్రమం తీసుకురావడానికి స్వాగతిస్తున్నాం ఆ విధంగా విద్యార్థులంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు విద్యార్థులు చేస్తున్న యోగ కార్యక్రమం నాయకులతో కలిసి చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి తిలకించారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు పార్లమెంటు పార్టీ మాజీ ఉపాధ్యక్షులు ప్రస్తుత క్లస్టర్ ఇంచార్జ్ సుబ్రమణ్యం రెడ్డి రేణిగుంట క్లస్టర్ ఇంచార్జ్ పుష్ప నాథ్ రేణిగుంట పి ఎ సి ఎస్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి రేణిగుంట పట్టణ పార్టీ అధ్యక్షులు మహబూబ్ బాషా పార్టీ నాయకులు మురళి సాగర్ కన్నా రెడ్డి సిపిఐ నాయకులు రమణ జనసేన నాయకులు త్యాగరాజు గ్రంథాలయ అధికారి నాగరాణి తదితరులు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

# బంగారు దుకాణాల యజమానులు, స్వర్ణకారులకు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహణ

**మహబూబ్‌నగర్ పెన్ పవర్:** పట్టణంలోని విరాట్ విశ్వకర్మ సహకార సంఘం కార్యాలయం నందు బులియన్ మార్కెట్ మరియు స్వర్ణకారులు సంఘం సభ్యులతో కలిసి బంగారు దుకాణాల యజమానులు మరియు స్వర్ణకారులకు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ డి.జానకి, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, బంగారు దుకాణాలు మరియు స్వర్ణకారుల భద్రత కోసం పటిష్టమైన ఏర్పాట్లు అత్యవసరమని తెలిపారు. ప్రతి షాప్‌లో నాణ్యమైన సీసీ కెమెరాలు, నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటు చేసి 24 గంటల పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. కెమెరాల ఫుటేజ్‌ను నిర్దిష్ట కాలం వరకు భద్రపరచడం, షాప్ ఎంట్రీ-ఎగ్జిట్ పాయింట్లు స్పష్టంగా కవరయ్యేలా ఏర్పాటు చేయడం కీలకమని పేర్కొన్నారు. అదేవిధంగా అలారం సిస్టమ్స్, సురక్షిత లాకర్లు వంటి భద్రతా ఏర్పాట్లతో పాటు మొబైల్ అలర్ట్ సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా సాంకేతికతలను కూడా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే జిల్లా పోలీస్ అధికారులకు బంగారు షాపులు ఉన్న ప్రాంతాలలో గస్తీని మరింత బలోపేతం చేయాలని, నిరంతరం మొబైల్ పార్టీలు తిరుగుతూ పర్యవేక్షణ నిర్వహించాలని ఎస్పీ గారు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తూ, డిజిటల్ అరెస్ట్ మోసాలు, ఆన్‌లైన్ యాత్ర/టికెట్ బుకింగ్ మోసాలు, ఫేక్ కాల్స్ మరియు మెసేజెస్ ద్వారా డబ్బులు మోసగించే ఘటనలు పెరుగుతున్నాయని చెప్పారు. తెలియని లింకులు క్లిక్ చేయకుండా, అనుమానాస్పద కాల్స్‌కు స్పందించకుండా, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ఏవైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. రోడ్డు భద్రత కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, స్వీయ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. "ప్రజా భద్రతే మా ధ్యేయం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ పోలీసులతో సమన్వయం కలిగి పనిచేయాలని ఎస్పీ కోరారు.

# ఏపీ జననాయకుడిగా లోకేష్

**విజయవాడ, మే 6, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఆయన చంద్రబాబు తరువాత స్థానంలో ఉన్నారు. ఈ మధ్యనే ఆయనకు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని కూడా ఇచ్చారు బాబు ఆయనతో ప్రమాణం చేయించారు. ఇక ప్రభుత్వంలో కీలక శాఖలను చూస్తున్న యువ మంత్రిగా ఉన్నారు. అలా పార్టీ ప్రభుత్వంలో లోకేష్ ప్రాధాన్యతమైన ప్రభావవంతమైన పాత్ర నిర్వహిస్తున్నారు. అయితే ఇది మాత్రమే సరిపోదని జనాలకు పార్టీ జనాలకు లోకేష్ మరింతగా కనెక్ట్ కావాల్సిన అవసరం ఉందని పార్టీ భావిస్తోంది అని అంటున్నారు. రాష్ట్రంలో చూస్తే పక్కా మాస్ లీడర్ గా లోకేష్ ని చూపించాలన్న వ్యూహం టీడీపీకి ఉందని అంటున్నారు. లోకేష్ ఇప్పటికే పార్టీ వారిని కలుస్తున్నారు. ప్రభుత్వంలో మంత్రులతో కూడా ఇంటరాక్ట్ అవుతున్నారు. ఎమ్మెల్యేలతో కూడా ఆయన కలసి మెలసి ఉంటున్నారు. క్యాడర్ కి దగ్గరగా ఉండడం చేస్తున్నారు. అయితే ఇది చాలదని అంత కంటే ఎక్కువగా జనంలో ఉండేలా ఒక బృహత్ కార్యక్రమం పార్టీ పెద్దలు డిజైన్ చేస్తున్నారు. అది ఎంతలా అంటే లోకేష్ పేరు జన బాహుళ్యంలో మారు మోగేలా అని అంటున్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సమయంలో తనలోని నాయకత్వ లక్షణాలను బయటపెట్టారు. దాంతో అందరూ ఆయనలోని కొత్త కోణాన్ని చూశారు అలా ఒకేసారి లోకేష్ పది మెట్లు ఎక్కేశారు. అయితే ఇపుడు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ హోదాలో లోకేష్ మళ్ళీ జనంతో కనెక్ట్ కావాల్సి ఉందని భావిస్తున్నారు. ఇక నారా లోకేష్ విషయం తీసుకుంటే ఆయన 2023లో చేపట్టిన యువగళం పాదయాత్ర సూపర్ సక్సెస్ అయింది అంతకు ముందు ఆ తరువాత అన్నట్లుగా లోకేష్ పాత్రను మార్చేసింది. ఇక ఆ



మీదట టీడీపీ కూటమి విజయం సాధించడం లోకేష్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండడం గడచిన రెండేళ్ళలో తన సత్తాను తన శాఖలల నిరూపించుకోవడం వంటివి జరుగుతున్నాయి. అయితే ఈసారి అలా కాదు, 2029 ఎన్నికల నేపథ్యంలో లోకేష్ ఇంతకు ఇంత రాజకీయంగా రాటు తేలాలి అంటే జనంలో నిత్యం ఉండేలా పార్టీ రాష్ట్ర స్థాయి పర్యటనలు కార్యక్రమాలు డిజైన్ చేస్తోంది అని అంటున్నారు ఫుల్ ఫోకస్ ఉండేలా : ఏపీలో చంద్రబాబుకు దిగ్గజ నేతగా పేరుంది. ఆయన వారసుడిగా లోకేష్ కి పార్టీలో ఎదురులేదు, యాక్సెప్టెన్స్ ఉంది. అయితే జనసామాన్యంలో కూడా దానికి బలమైన ఆమోదం అవసరం అన్నదే పార్టీ వ్యూహకర్తల భావనగా ఉంది. చంద్రబాబు తరువాత సిసలైన నాయకుడు పార్టీకే కాదు రాష్ట్రానికి రేపటి రాష్ట్ర భవిష్యత్తుకూ లోకేష్ అని ఏపీలోని ఆరు కోట్ల జనాలు అంతా ఆమోదించేలా ఉండాలీ అంటే లోకేష్ మరింతగా జనంలో ఉంటూ తన సత్తాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. దాని కోసమే పార్టీ ఒక భారీ యాక్షన్ ప్లాన్ ని రూపొందిస్తోంది అని అంటున్నారు. ఒక్క మాటలో చెప్పాలీ అంటే లోకేష్ మీదనే ఫుల్ ఫోకస్ ఉండేలా టీడీపీ పథక రచన చేస్తోంది అని అంటున్నారు. పార్టీ అధినేత వేరు, మంత్రిగా సామర్థ్యం వేరు, ఆరు కోట్ల మంది ఉన్న ఒక రాష్ట్రాన్ని నడిపించే అధినేతగా ఉండడం వేరు. జనాలకు ఆ భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని అంటున్నారు లోకేష్ లో చంద్రబాబుని చూసుకునేలా ఉండాలంటే మరింతగా లోకేష్ జనంలో ఉంటూ కష్టపడాల్సి ఉందని అంటున్నారు. పై స్థాయిలో పార్టీ పరంగా పదవులు అందుకోవడం కాకుండా జనం నుంచే వాటికి తగిన ఆమోద ముద్ర వేయించుకోవాలంటే ప్రజల వద్దకు లోకేష్ వెళ్లడమే ఉత్తమ మార్గం అని పార్టీలో చర్చ సాగుతోంది. దాంతో రానున్న కాలంలో లోకేష్ తో రాష్ట్ర స్థాయిలో పర్యటించేందుకు భారీ కార్యక్రమాలనే డిజైన్ చేయిస్తున్నారు అని అంటున్నారు. అవి ఏ స్థాయిలో ఉంటాయో యువ గళాన్ని మించి ఏ తీరున ఉంటాయో అన్నది వేచి చూడాల్సి ఉంది. ఏది ఏమైనా లోకేష్ జన నాయకుడు అనిపించుకోవాలని చూస్తున్నారు అని అంటున్నారు. సో ఆ దిశగా భారీ కార్యాచరణ అయితే టీడీపీ సిద్ధం చేసి పెడుతోంది అని అంటున్నారు

# ఉత్తరాంధ్రలో వారసులొస్తున్నారు

**విశాఖపట్టణం, మే 6, పెన్ పవర్:** రాజకీయాల్లో వారసత్వాలకు కొరత, కొదవలేదు. సీనియర్లు తమ కుటుంబాల నుంచి నాయకులను పరిచయం చేస్తున్నారు. యువ నేతలు కూడా దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. టికెట్ వస్తుందా రాదా అనే విషయాన్ని పక్కన పెడితే యువ నేతలు ఉత్సాహంగానే రాజకీయాలు చేసేందుకు ముందుకు వస్తున్నారు . ఈ క్రమంలో రాయలసీమ నుంచి ఎక్కువ మంది యువ నేతలు కనిపిస్తుండగా.. అదే స్థాయిలో ఉత్తరాంధ్ర నుంచి కూడా యువ నేతలు రాజకీయ రంగ ప్రవేశం ఇప్పటికే చేశారు. మరి కొందరు రెడీగా కూడా ఉన్నారు. అయితే వీరిలో ఎంతమంది ప్రజలను ఒప్పించగలరు.. మెప్పించగలరు.. ఓటు బ్యాంకును సాధించగలరు.. అనే విషయాలు ఎటు తేలడం లేదు. గత ఎన్నికల్లోనే ఒకరిద్దరు సీనియర్ నాయకులు తమ వారసులను రంగంలోకి దింపాలని భావించారు. , పోటీ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అటు వైసిపి ఇటు టిడిపి కూడా వారసులకు టికెట్లు ఇవ్వలేదు. దీంతో వారసులు పక్కకు తప్పుకోవాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు వచ్చే ఎన్నికల నాటికి మాత్రం ఖచ్చితంగా తమ వారసులను బరిలో నెలపాలని సీనియర్లు ఇప్పటినుంచే పట్టుబడుతున్నారు. తమ పిల్లలను నియోజకవర్గాల్లోకి దింపేశారు కూడా. ఇలాంటి వారిలో ఉమ్మడి విశాఖపట్నంలోని నర్సీపట్నం నియోజకవర్గం నుంచి చింతకాయల విజయ్ దూకుడుగా ఉన్నారు. ఈయన పార్టీలో సీనియర్ యువనేతగా పనిచేస్తున్నారు. గత ఎన్నికల సమయంలోనూ దీనికి ముందు కూడా ఆయన యాక్టివ్గా పార్టీ కార్యక్రమాల్లో పార్టిసిపేట్ చేశారువచ్చే ఎన్నికల్లో కచ్చితంగా విజయ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని ఆయన తండ్రి, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్టుబడుతున్నారు. పైగా లోకేష్ టీం లో ఉన్నారన్న చర్చ కూడా వినిపిస్తోంది. దీంతో ఖచ్చితంగా విజయ్‌కు టికెట్ లభించటం ఖాయమని అంటున్నారు. ఇక స్థానికంగా ఉన్న రాజకీయాలను గమనిస్తే చింతకాయల విజయ్ కు యువత ఫాలోయింగ్ ఎక్కువగానే ఉంది. ప్రజల్లోనూ అయ్యన్నపాత్రుడుకు ఉన్న సానుభూతి.. వారికి ఉన్న రాజకీయ వర్గం విజయ్‌కు అనుకూలంగానే మారే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఆయన విజయం సాధించడం ఖాయమని చెబుతున్నారు ఇక ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాల వలస నియోజకవర్గం నుంచి ఈ దఫా తమ్మినేని చిరంజీవి కచ్చితంగా పోటీ చేస్తారని ఆయన తండ్రి అసెంబ్లీ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఘంటాపదంగా చెబుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లోనే చిరంజీవి నాగ్‌కు టిక్కెట్టు ఇవ్వాలని సీతారాం పట్టుబట్టారు. కానీ.. అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోవడంతో జగన్ ఈ విషయాన్ని పక్కనపెట్టి సీతారామ్‌కే టికెట్ కేటాయించారు.

కానీ ఇప్పుడు ఆరోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటున్నందున వచ్చే ఎన్నికల్లో చిరంజీవి నాగ్ కు టికెట్ ఇవ్వాల్సిందేనని సీతారాం తేల్చేశారు. దీనిపై వైసీపీ అధినేత జగన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వకపోయినప్పటికీ టికెట్ ఖాయమనే చర్చ నడుస్తోంది ఇక చిరంజీవి రాజకీయాలను చూసుకుంటే గత రెండు ఎన్నికల్లో కూడా తండ్రి తరఫున ఆయన ప్రచారం చేశారు. యువతను ఆకట్టుకునే లాగా వ్యవహరించారు. ముఖ్యంగా ఐటి రంగంలో అనుభవం ఉన్న చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రచారాన్ని ముమ్మరం చేయడం విశేషం. తరచుగా సోషల్ మీడియాలో ఆయన అనేక పోస్టులు పెడుతూ ఉంటారు. యూట్యూబ్ లో చానల్స్ కూడా నడుపుతారు. దీంతో ఆయనకు మంచి ఫాలోయింగ్ ఉందని చెబుతారు. ఇది వచ్చే ఎన్నికల్లో చిరంజీవికి కలిసివచ్చే అంశం అని అంటున్నారు. ఇక ఉత్తరాంధ్రకు చెందిన మరో యువ నాయకుడు కిడారి శ్రావణ్ కుమార్ 2014లో వైసిపి తరఫున అరకు నుంచి పోటీ చేసిన కిడారి సర్వేశ్వరరావు తర్వాత కాలంలో టిడిపిలోకి వచ్చారు. ఆయనకు మంత్రి పదవి దక్కుతుందని కూడా చర్చ నడిచింది. ఇంతలోనే మావోయిస్టులు జరిపిన కాల్పుల్లో సర్వేశ్వరరావు మృతి చెందారు. అనంతరం ఆయన వారసుడిగా కిడారి శ్రావణ్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ క్రమంలోనే చంద్రబాబు ఆయనకు మంత్రి పదవి కూడా ఇచ్చారు. నిజానికి అప్పటికి అటు అసెంబ్లీకి కానీ ఇటు శాసన మండలికి కానీ శ్రావణ్ కుమార్ ప్రాతినిధ్యం వహించడం లేదు. అయినప్పటికీ ఆరు మాసాల పాటు ఆయన మంత్రిగా పనిచేశారు. తర్వాత 2019 ఎన్నికల్లో అదే అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయనకు టిడిపి టికెట్ ఇచ్చింది. కానీ వైసీపీ హవాతో పాటు జగన్ పాదయాత్ర కారణంగా శ్రావణ్ కుమార్ పరాజయం పాలయ్యారు. ఓ రకంగా చెప్పాలంటే ఆయనకు డిపాజిట్ దక్కలేదని కూడా ప్రచారంలో ఉంది. గత ఎన్నికల విషయానికి వచ్చేసరికి అసలు పార్టీ టికెట్ కూడా ఇవ్వలేదు. అంతర్గతంగా చేయించిన సర్వేలు పార్టీ సీనియర్ నాయకులు చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు గత ఎన్నికల్లో ఈ టికెట్ను మిత్రపక్షమైన బిజెపికి కేటాయించారు. ఇక వచ్చే ఎన్నికల నాటికైనా కిడారి శ్రావణ్‌కు టికెట్ దక్కుతుందా లేదా అనేది చూడాలి.

ప్రస్తుతం అయితే ఆయన తన ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే సమయంలో యువతను ఆకర్షించే దిశగా కూడా ప్రయత్నిస్తున్నారు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి టికెట్ విషయంలో పార్టీ నుంచి ఇంకా ఎటు వంటి హామీ లభించలేదు. ఆయన చేసే పనితీరు, పార్టీలో వ్యవ హరించే విధానాలు, పార్టీని ముందుకు తీసుకెళ్లే విషయంలో ఎలా వ్యవహరిస్తారు అనే అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే టికెట్ పై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని స్థానిక టిడిపి నేతలు చెబుతున్నారు. సో ఇలా కొంతమంది యువ నాయకులు ఉత్తరాంధ్ర నుంచి రాజకీయాల్లోకి వచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. మరి ఏ మేరకు సక్సెస్ అవుతారు అనేది చూడాలి.

# సీఎం క్యాండిట్... సిట్టింగ్ ఎంపీ...ఓటమి

**గౌహతి, మే 6, పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా భావించిన గౌరవ్ గొగోయ్.. సిట్టింగ్ ఎంపీగా ఉండి కూడా అసెంబ్లీ పోరులో పరాజయం పాలవ్వడం ఇప్పుడు అస్సాంలో హాట్ టాపిక్‌గా మారింది. . కేవలం వారసత్వంతోనే గెలవలేమని, ప్రజల మధ్య ఉండకపోతే ఎంతటి దిగ్గజాలకైనా ఓటమి తప్పదని ఈ ఫలితం నిరూపించిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అస్సాం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్‌పార్టీకి కోలుకోలేని షాక్ ఇచ్చాయి. ముఖ్యంగా ఆ పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రచారంలో ఉన్న, మూడుసార్లు ఎంపీగా గెలిచిన గౌరవ్ గొగోయ్ తన సొంత ఇలాకా జోర్హాట్‌లో ఓటమి పాలవ్వడం అందరినీ విస్మయానికి గురిచేసింది. మాజీ ముఖ్యమంత్రి తరుణ్ గొగోయ్ వారసుడిగా భారీ అంచనాలతో బరిలోకి దిగిన గౌరవ్.. బీజేపీ సీనియర్ నేత హితేంద్రనాథ్ గోస్వామి చేతిలో దాదాపు 22,000 ఓట్ల భారీతేడాతో పరాజయం పాలయ్యారు. తన లోక్‌సభ పరిధిలోని దాదాపు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ కాంగ్రెస్ పట్టు కోల్పోవడం గమనార్హం.గౌరవ్ గొగోయ్ ఓటమికి ప్రధాన కారణం ప్రజలకు అందుబాటులోలేకపోవడమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రచార సమయంలో ఆయన క్షేత్రస్థాయిలో తగినంతగా కనిపించలేదని.. కేవలం తన తండ్రి పేరు మీద, అహోం సామాజిక వర్గ సమీకరణాల మీద అతిగా ఆధార పడటం బెడిసి కొట్టిందని చెబుతున్నారు. అలాగే బీజేపీ వ్యూహాత్మకంగా గౌరవ్‌ను 'జాతీయ రాజకీయాలకు మాత్రమే సరిపోయే నేత'గా చిత్రీకరించడంలో సఫలమైందని పేర్కొంటున్నారు. స్థానిక సమస్యల కంటే ఢిల్లీ రాజకీయాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారన్న ప్రచారం ఓటర్లను తీవ్రంగా ప్రభావితం చేసిందని వివరిస్తున్నారు.ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఈ ఎన్నికల్లో.. 'అభివృద్ధి వర్సెస్‌అడ్డంకులు'గా మధ్య పోటీగా అభివర్ణించి ఓటర్ల మనసు గెలుచుకున్నారు. గత ఐదేళ్లలో జోర్హాట్‌లో జరిగిన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రజల్లో నమ్మకాన్ని పెంచింది. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జోర్హాట్‌లో చేరిన హోలోంగపర్ పంచాయితీ ప్రాంతంలో జరిగిన అభివృద్ధి బీజేపీకి బాగా కలిసొచ్చింది. హితేంద్రనాథ్ గోస్వామి ఎక్కడా దూకుడుగా వ్యవహరించకుండా.. గౌరవ్‌ను గౌరవిస్తూనే.. తాను లోకల్ లీడర్‌గా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పడం ఓటర్లను ఆకట్టుకుంది.కేంద్ర మంత్రి పవిత్ర మార్గరీటా జోర్హాట్‌లో మకాం వేసి క్షేత్రస్థాయిలో చేసిన కృషి గొగోయ్ ఓటమిలో కీలక పాత్ర పోషించింది. గౌరవ్ లాగే అహోం సామాజిక వర్గానికి చెందిన పవిత్ర.. నిరంతరం ప్రజల్లో ఉంటూ గొగోయ్ ఓటు బ్యాంకును చీల్చగలిగారు. దీనికి తోడు హిమంత బిశ్వ శర్మ నిర్వహించిన భారీ ర్యాలీలు, ఇంటింటి ప్రచారం కాంగ్రెస్ ఓటమికి కారణం అయ్యాయి. యువ ఓటర్లలో అత్యధిక భాగం పోలింగ్ రోజున అందుబాటులో లేకపోవడం కూడా గౌరవ్ మెజారిటీని తగ్గించింది.

## విశాఖలో ఎమ్మెల్యే వర్సెస్ కార్పొరేటర్..!

**విశాఖపట్టణం, మే 6, పెన్ పవర్:** విశాఖపట్నంలోని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి సెంట్రల్ పార్క్ (పాత సెంట్రల్ జైలు రోడ్డు) వద్ద సుమారు ఆరు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయ తలపెట్టిన ఫుడ్ కోర్టు నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ ప్రాజెక్టుపై దాఖలైన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుతానికి పనులన్నింటినీ నిలిపివేస్తూ స్టేటస్ కో విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొద్దిరోజుల క్రితమే ఈ ఫుడ్ కోర్టు నిర్మాణానికి విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అట్టహాసంగా శంకుస్థాపన చేశారు.అయితే, గ్రీనరీ మరియు బహిరంగ ప్రదేశాల కోసం ఉద్దేశించిన సెంట్రల్ పార్క్ స్థలంలో వాణిజ్య పరమైన ఫుడ్ కోర్టును నిర్మించడం నిబంధనలకు విరుద్ధమని జనసేన సీనియర్ నేత, కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. పర్యావరణ నిబంధనలను పక్కనబెట్టి, పార్కును వాణిజ్య కేంద్రంగా మార్చడం వల్ల నగరంలోని ఊపిరితిత్తుల్లాంటి పార్కులు దెబ్బతింటాయని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం స్టేటస్ కో విధిస్తూ ఆదేశాలిచ్చింది.వేసవి సెలవుల అనంతరం కోర్టు తిరిగి తెరిచి, విచారణ జరిగే వరకు ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టవద్దని స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో తమ వివరణ ఇవ్వాలని జీవీఎంసీ , వీఎంఆర్డీఏ , జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖలకు నోటీసులు జారీ చేసింది. ఈ పరిణామం ఇప్పుడు విశాఖ జనసేనలో అంతర్గత విభేదాలను రోడ్డుపైకి తెచ్చింది. ఒకవైపు జనసేనఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ ప్రాజెక్టును తన ప్రతిష్టాత్మక విజయంగా చెప్పుకుంటుండగా, అదే పార్టీకి చెందిన కార్పొరేటర్ మూర్తి యాదవ్ కోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకోవడం రాజకీయంగా కలకలం రేపుతోంది.నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని మూర్తి యాదవ్ వర్గం ఆరోపిస్తుంటే.. అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వంశీకృష్ణ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఉన్న నైట్ ఫుడ్ కోర్టును తొలగించి, పాత వెండర్లను కాదని కొత్త వారికి షాపులు కేటాయిస్తున్నారని బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో ఈ స్టే రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఎమ్మెల్సీ అనంతబాబుకు బిగిస్తున్న ఉచ్చు

**కాకినాడ, మే 6 పెన్ పవర్:** సంచలనం సృష్టించిన డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో నిందితుడిగా ఉన్న వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది. ఈ కేసులో సాక్షులను బెదిరించారన్న అభియోగాలపై అనంతబాబును ఒకరోజు పోలీసు కస్టడీకి అనుమతిస్తూ కాకినాడలోని మొబైల్ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న అనంతబాబును పోలీసులు బుధవారం ఉదయం కస్టడీలోకి తీసుకున్నారు. భారీ భద్రత నడుమ ఆయనను రోడ్డు మార్గంలో రాజమహేంద్రవరం నుంచి కాకినాడకు తరలించారు. ఈ రోజు మొత్తం పోలీసుల విచారణ కొనసాగనుంది.డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో కీలక సాక్షులను ప్రలోభపెట్టడం, వారిని బెదిరించడం ద్వారా కేసును పక్కదారి పట్టించేందుకు అనంతబాబు ప్రయత్నించారనేది ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో కాకినాడలోని సర్పవరం పోలీస్ స్టేషన్‌లో పోలీసు అధికారులు ఆయనను విచారించనున్నారు. సాక్షులను ఎవరెవరి ద్వారా బెదిరించారు? దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు ప్రశ్నించనున్నారు. గతంలో విచారణ సమయంలో అనంతబాబు సహకరించలేదనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో, ఈ ఒకరోజు కస్టడీని పోలీసులు అత్యంత కీలకంగా భావిస్తున్నారు.విచారణ అనంతరం ఆయనను తిరిగి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఎమ్మెల్సీ కస్టడీ వార్తతో కాకినాడలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసు విచారణ నెమ్మదిగా సాగిందన్న విమర్శలు ఉన్నాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలన్న పట్టుదలతో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. అనంతబాబు జైలులో ఉంటూనే తన అనుచరుల ద్వారా సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే సమాచారంతో పోలీసులు ఈ కస్టడీని కోరారు. సాక్షులు మాట మార్చకుండా ఉండేందుకు ఈ విచారణ అత్యంత కీలకం కానుంది. జైలు నుంచి లేదా బయట ఉన్న వ్యక్తులతో అనంతబాబు ఎవరితో మాట్లాడారు..? సాక్షులకు వెళ్లిన బెదిరింపు కాల్స్‌కు, అనంతబాబు అనుచరులకు ఉన్న సంబంధంపై పోలీసులు టెక్నికల్ ఆధారాలను సేకరించినట్లు సమాచారం.

## నెల్లూరులో చకచకా మహానాడు ఏర్పాట్లు

**నెల్లూరు మే 6, పెన్ పవర్:** టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు.. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏటా నిర్వహించే పసుపు పండుగ –టీడీపీ మహానాడు.– పార్టీలో దీనికి ప్రత్యేక స్థానం ఉంది. ఈ మహానాడును మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. ఒక్క కరోనా సమయంలోనే ఆన్‌లైన్ వేదికగా దీనిని నిర్వహించా రు. ఆ తర్వాత.. పలు జిల్లాల్లో దీనిని నిర్వహిస్తూ.. పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ! ఈనెల 29న అన్నగారి జయంతిని పురస్కరించుకుని నిర్వహించే మహానాడుకు రెండు ప్రత్యేకతలు ఉన్నాయి. 1) తాజాగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో కొత్త నాయకత్వాన్ని ఎన్నుకోవడం. ఇప్పటికే వారితో ప్రమా ణం కూడా చేయించారు. ప్రస్తుతం వీరి ఆధ్వర్యంలోనే మహానాడును నిర్వహించాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో యువత సెంట్రిక్‌గానే మహానాడును నిర్వహిం చేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. మహిళలకు ప్రాధాన్యం: ఈ దఫా టీడీపీలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే కమిటీలలోనూ వారికి ప్రాధాన్యం ఇచ్చారు. మహానాడు వేదికగా.. మహిళా ప్రాతినిధ్యంపై కీలక ప్రకటన చేయనున్నారు. ఈ నేపథ్యంలో మహానాడుకు అత్యంత ప్రాధాన్యం పెరిగింది. మరో రెండున్నరేళ్లలో రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం కూడా రానున్న నేపథ్యం కూడా దీనికి తోడైంది. వేదిక మార్పు వెను.. ! వాస్తవానికి ఈ దఫా మహానాడును శ్రీకాకుళంలో నిర్వహించాలని భావించారు. దీనికి సంబంధించి టెక్క లి, ఎచ్చర్ల నియోజకవర్గాల్లో రెండు చోట్ల పలు ప్రాంతాలను కూడా పరిశీలించారు. అయితే.. అనూహ్యంగా ఈ వేదిక నెల్లూరుకు మారింది. శ్రీకాకుళం కడు దూరంగా ఉండడం.. కార్యకర్తలను ఎండలో అక్కడకు తరలించడం ఇబ్బందిగా ఉంటుందన్న నేపథ్యంలో వేదికను నెల్లూరుకు మార్చారు. అదేసమయంలో సీమలో పార్టీని బలోపేతం చేయాలన్న లక్ష్యం కూడా దీనికి కలిసి వచ్చింది. కాగా.. గత ఏడాది మహానాడును కడపలో నిర్వహించిన విషయం తెలిసిందే.

## బీజేపీకి సౌత్ చాలెంజ్

**హైదరాబాద్, మే 6, పెన్ పవర్:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు భారత రాజకీయాల్లో బీజేపీ ఆధిపత్యాన్ని మరోసారి చాటిచెప్పాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసిన కమలదళం, ఉత్తర, ఈశాన్య భారత్‌లో తన పట్టును మరింత పటిష్టం చేసుకుంది. అయితే, దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం పార్టీ ఆశించిన ఫలితాలను అందుకోలేకపోయింది. కర్ణాటక మినహా మిగిలిన దక్షిణ భారత రాష్ట్రాల్లో బీజేపీ విస్తరణ ఇంకా ఒక సవాలుగానే మిగిలిపోయింది.తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ద్రవిడ ఆత్మగౌరవ వాదం, ప్రత్యేక సాంస్కృతిక అస్తిత్వం బీజేపీ జాతీయ అజెండాకు అడ్డంకిగా

మారుతున్నాయి. 'యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ సౌత్ ఏషియా' వంటి భావనలు ప్రాంతీయ ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, జాతీయ పార్టీల విస్తరణను నిరోధిస్తున్నాయి.కేరళ, తమిళనాడులో బీజేపీ అమలు

చేసిన వ్యూహాలు క్షేత్రస్థాయిలో ఆశించిన మార్పును తీసుకురాలేదు. తమిళనాడులో పార్టీ సొంతంగా ఎదగలేక అన్నాడీఎంకేపై ఆధారపడటం, కేరళలో పోలరైజేషన్ రాజకీయాల్లో ఆశించిన ఫలితాలు

రాకపోవడం వంటివి పార్టీకి ప్రతికూలంగా మారాయి.స్థానిక సమస్యలను గుర్తించడంలో, క్షేత్రస్థాయి నేతలను ప్రోత్సహించడంలో పార్టీ చేస్తున్న పొరపాట్లు, ప్రతిపక్షాలకు కలిసొస్తున్నాయి. ఏపీలో టీడీపీతో

పొత్తు వల్ల బీజేపీ కంటే ఆ ప్రాంతీయ పార్టీకే ఎక్కువ లాభం చేకూరుతోందనే విశ్లేషణలు ఉన్నాయి.దక్షిణాదిలో విస్తరించాలంటే బీజేపీ తన వ్యూహాలను క్షుణ్ణంగా సమీక్షించుకోవాలి. జాతీయ అజెండాతో పాటు, రాష్ట్రాల ప్రత్యేక సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ స్థానిక నాయకత్వాన్ని ప్రోత్సహించాలి. కుల, ప్రాంతీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని వర్గాలను కలుపుకుపోయేలా కార్యాచరణ ఉండాలి. తమిళనాడులో 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) వంటి కొత్త శక్తుల ఆవిర్భావం, రాజకీయాల్లో వస్తున్న మార్పులను బీజేపీ గమనించాలి. సంప్రదాయ రాజకీయ శక్తులపైనే ఆధారపడకుండా, యువతను

ఆకర్షించే సరికొత్త రాజకీయ అజెండాను సిద్ధం చేసుకోవడం ద్వారా మాత్రమే దక్షిణాదిలో బీజేపీ తన కమల జెండాను రెపరెపలాడించగలదు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# ఉద్యోగాలున్నా ఫ్రెషర్స్ కి తప్పని తిప్పలు.. అసలేం జరుగుతోంది?



ప్రస్తుత రోజుల్లో చదువు పూర్తి చేసి కార్పొరేట్ ప్రపంచంలోకి అడుగుపెట్టాలనుకునే యువతకు మార్కెట్ పరిస్థితులు సవాలుగా మారుతున్నాయి. దేశంలో నియామకాలు జరుగుతున్నాయని కంపెనీలు చెబుతున్నా, క్షేత్రస్థాయిలో ఫ్రెషర్లకు మాత్రం అవకాశాలు దక్కడం లేదు. 'అన్‌స్టాప్ టాలెంట్ రిపోర్ట్ 2026' ప్రకారం, సుమారు 84 శాతం మంది గ్రాడ్యుయేట్లు సరైన ఉద్యోగం లేక ఇబ్బందులు పడుతున్నారు. డిగ్రీలు ఉన్నా కంపెనీలు వారిని ఎందుకు తీసుకోవడం లేదనేది ఇప్పుడు పెద్ద చర్చ గా మారింది . ఇక ఇప్పుడు ఆ వివరాలు చూద్దాం..

**కంపెనీల చూపు 'టాప్' కాలేజీల పైనే:**

దేశవ్యాప్తంగా 88 శాతం కంపెనీలు రిక్రూట్‌మెంట్ చేస్తున్నామని చెబుతున్న మాటల్లో కొంత చేదు నిజం దాగి ఉంది. ఈ కంపెనీలు కేవలం కొన్ని ఐఐటీలు లేదా పేరున్న ప్రైవేట్ యూనివర్సిటీలకే పరిమితమై క్యాంపస్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నాయి. దీనివల్ల సాధారణ కాలేజీల్లో చదువుతూ, మంచి ప్రతిభ ఉన్నా సరే, మెజారిటీ విద్యార్థులకు కనీసం ఇంటర్వ్యూలో పాల్గొనే ఛాన్స్ కూడా రావడం లేదు అన్నది కొందరి వాదన.

**నిరుద్యోగంలో బీటెక్, ఎంబీఏ టాప్:**

ఒకప్పుడు ఇంజనీరింగ్ లేదా ఎంబీఏ చేస్తే లైఫ్ సెటిల్ అనుకునేవారు. కానీ ఇప్పుడు తాజా లెక్కలు భయాందోళన కలిగిస్తున్నాయి. బీటెక్ పూర్తి చేసిన ప్రతి 10 మందిలో ఎనిమిది మంది నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు. ఇక ఎంబీఏ పట్టభద్రుల పరిస్థితి మరీ ఘోరం, ప్రతి నలుగురిలో ముగ్గురికి ఉద్యోగం దొరకడం లేదు. ఈ గణాంకాలు చూస్తుంటే డిగ్రీలు కేవలం గోడల మీద సర్టిఫికేట్లకే పరిమితమవుతున్నాయా? అన్న అనుమానం కలుగుతోంది.

**పెద్ద నగరాల కి ప్రాముఖ్యత:**

ఇక చదువు అయ్యాక ఉద్యోగాల వేటలో ఫ్రెషర్లకు ఎదురవుతున్న మరో పెద్ద అడ్డంకి ప్రాంతీయ భేదాలు. కంపెనీలు పెద్ద నగరాల్లోని కాలేజీలకే ప్రాధాన్యత ఇస్తుండటంతో, గ్రామీణ లేదా చిన్న పట్టణాల్లోని టాలెంటెడ్ స్టూడెంట్స్ వెనుకబడిపోతున్నారు. అనుభవం లేకపోవడం ఒక సమస్య అయితే, అసలు తమ టాలెంట్‌ను నిరూపించుకునే ప్లాటుఫామ్ దొరకకపోవడం ఈ సమస్యకు ప్రధాన కారణంగా మారుతోంది.

**స్కిల్స్ గ్యాప్ :**

ఇక అసలు సమస్య ఇక్కడే వుంది. కంపెనీలు ఫ్రెషర్లను దూరం పెట్టడానికి ప్రధాన కారణం నైపుణ్యం లేకపోవడమే అని రిపోర్ట్ చెబుతోంది. మారుతున్న టెక్నాలజీకి తగ్గట్టుగా కాలేజీ పాఠ్యాంశాలు ఉండటం లేదు. సాఫ్ట్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ లేని విద్యార్థులను తీసుకుని శిక్షణ ఇచ్చేందుకు కొన్ని కంపెనీలు సిద్ధంగా లేవు. రిస్క్ తీసుకోవడం ఇష్టం లేక, కొంచెం ఎక్కువ జీతమైనా సరే అనుభవం ఉన్న వారినే తీసుకునేందుకు మొగ్గు చూపుతున్నాయి. ఇప్పుడు కొత్త వారిని చేర్చు కొని వాళ్ళకి స్కిల్స్ తో సహా నేర్పించాలి అంటే టైం ఎక్కువ పడుతుంది కనుక కంపెనీలు కొత్త వారి కంటే బెటర్ గా వున్నా వాళ్ళను చూస్తున్నారు. ఇక ఈ 84 శాతం నిరుద్యోగిత దేశ ఆర్థిక వ్యవస్థకే ముప్పు. యువతలో పెరుగుతున్న నిరాశను పోగొట్టాలంటే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు రావాలి. కేవలం బట్టి పట్టి థియరీ చదువులకే పరిమితం కాకుండా, పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రభుత్వం కూడా చిన్న చిన్న కాలేజీల్లో సైతం ఉద్యోగ మేళాలు జరిగేలా ఇంకా ఎక్కువ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నది నిపుణుల మాట. ఇక విద్యార్థులు కూడా కేవలం డిగ్రీ మీద ఆధారపడకుండా, కాలంతో పాటు మారుతూ కొత్త స్కిల్స్ నేర్చుకుంటేనే ఈ కఠినమైన జాబ్ మార్కెట్‌లో నిలబడగలరు. నేర్చుకోవడమే ఇప్పుడున్న ఏకైక ఆయుధం అంటున్నారు విద్యావంతులు.

# టీవీకేకి కాంగ్రెస్ మద్దతు.. షరతు.. ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ పిలుపు!

తమిళనాడు రాజకీయ యవనికపై సరికొత్త శకం ఆరంభమైంది. దశాబ్దాల ద్రవిడ రాజకీయాల ముద్రను చెరిపివేస్తూ వెండితెర వేల్పు దళపతి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) రాష్ట్ర అధికార పీఠాన్ని కైవసం చేసుకునే దిశగా అడుగులు వేస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో అద్భుత విజయాన్ని నమోదు చేసిన టీవీకేకు, జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ అనూహ్య మద్దతు తెలపడం ఇప్పుడు దేశవ్యాప్త రాజకీయ చర్చకు దారితీసింది.

**కాంగ్రెస్ స్నేహహస్తం: విజయ్ వైపు మొగ్గు**

రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం కోసం ప్రయత్నిస్తున్న తరుణంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) విడుదల చేసిన ప్రకటన రాజకీయ సమీకరణాలను ఒక్కసారిగా మార్చివేసింది. టీవీకే ప్రభుత్వానికి కాంగ్రెస్ బేషరతుగా కాకుండా ఒక నైతిక షరతుతో మద్దతు ప్రకటించింది. "రాష్ట్రంలో మతతత్వ శక్తులు పాగా వేయకుండా చూడాలి. లౌకికవాద భావజాలాన్ని కాపాడటమే మా ప్రధాన లక్ష్యం. పెరియార్, అంబేడ్కర్ ఆశయాల బాటలో నడిచేందుకు విజయ్ అంగీకరించిన నేపథ్యంలోనే మేము ఈ నిర్ణయం తీసుకున్నాము" అని కాంగ్రెస్ తన అధికారిక లేఖలో స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఐదుగురు ఎమ్మెల్యేలు నేరుగా టీవీకే ప్రధాన కార్యాలయానికి వెళ్లి విజయ్‌ను కలవడం విశేషం. దళపతికి పార్టీ కండువా కప్పి అభినందనలు తెలపడమే కాకుండా రాబోయే ప్రభుత్వంలో భాగస్వాములవుతామని హామీ ఇచ్చారు.

**గవర్నర్ ఆహ్వానం.. రాజ్ భవన్ వైపు చూపు**

తమిళనాడు అసెంబ్లీలోని మొత్తం 234 స్థానాల్లో మేజిక్ ఫిగర్ 118 సాధించాల్సి ఉండగా టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ స్వల్ప దూరంలో నిలిచింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ మద్దతు విజయ్‌కు 'సంజీవని'గా మారింది. ప్రస్తుత పరిణామాలను గమనించిన గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుపై చర్చించేందుకు విజయ్‌ను అధికారికంగా ఆహ్వానించారు. నేడు సాయంత్రం 4 గంటలకు విజయ్ రాజ్ భవన్‌లో గవర్నర్‌తో భేటీ కానున్నారు. తమకు ఉన్న స్పష్టమైన మెజారిటీని వివరించి, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ఆయన కోరనున్నారు. మెజారిటీ నిరూపించుకోవడానికి రెండు వారాల సమయం కావాలని టీవీకే ఇప్పటికే సంకేతాలిచ్చింది.

**స్టాలిన్ – రజనీ భేటీ.. సరికొత్త ఉత్కంఠ**

ఒకవైపు విజయ్ ప్రభుత్వ ఏర్పాటు పనుల్లో నిమగ్నమై ఉండగా మరోవైపు డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్‌ను సూపర్ స్టార్ రజనీకాంత్ కలవడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. రాజకీయంగా విజయ్ ఎదుగుతున్న సమయంలో మాజీ సీఎం, సీనియర్ రాజకీయ వేత్త అయిన స్టాలిన్‌తో రజనీ భేటీ అవ్వడం వెనుక ఉన్న మర్మమేమిటనేది అస్పష్టంగా ఉంది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీయా? లేక కొత్త కూటములకు పునాదా? అన్న ఉత్కంఠ కొనసాగుతోంది.

**తమిళ రాజకీయాల్లో కీలక మార్పు**

విజయ్ పార్టీ టీవీకే అనుసరిస్తున్న వ్యూహాలు చూస్తుంటే తమిళనాడులో 'సినిమా గ్లామర్' మరోసారి 'పొలిటికల్ పవర్'గా మారుతోందని అర్థమవుతోంది. పెరియార్ సిద్ధాంతాలను తలకెత్తుకోవడం... లౌకికవాదం పేరిట కాంగ్రెస్‌తో చేతులు కలపడం ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు దక్కించుకుంటోంది.

**యువత మద్దతుతో భారీ స్థాయిలో యువ ఓటర్లను ఆకర్షిస్తోంది.**

మొత్తానికి తమిళనాడు రాజకీయ చరిత్రలో ఇదొక చారిత్రాత్మక ఘట్టం. మరికొన్ని గంటల్లో రాజ్ భవన్ నుంచి వచ్చే ప్రకటన దళపతి విజయ్ రాజకీయ భవిష్యత్తును మాత్రమే కాకుండా, కోట్లాది మంది తమిళ ప్రజల భవితవ్యాన్ని కూడా నిర్ణయించనుంది. రాష్ట్రం మొత్తం ఇప్పుడు చెన్నై కోట వైపు ఆసక్తిగా చూస్తోంది.

# 30 ఏళ్లలోపే పెళ్లి, సొంత ఇల్లు కష్టమే.. అమెరికన్ డ్రీమ్ మారుతోంది..

ఒకప్పుడు 'అమెరికన్ డ్రీమ్' అంటే.. పాతికేళ్లకే స్థిరమైన ఉద్యోగం, 30 ఏళ్లు వచ్చేసరికి పెళ్లి.. ఆపై ఒక అందమైన సొంత ఇల్లు. దశాబ్దాల కాలంగా అమెరికా యువత జీవితాల్లో ఇవే ప్రధాన మైలురాళ్లు. కానీ కాలక్రమేణా ఈ నిర్వచనం మారుతోంది. ప్రస్తుతం అమెరికాలో యువత తమ 30వ ఏట అడుగుపెట్టే నాటికి వివాహం చేసుకుని.. ఒక ఇంటికి యజమాని కావడం అనేది దాదాపు అసాధ్యంగా మారుతోంది. అమెరికా జనగణన విభాగం విడుదల చేసిన తాజా గణాంకాలు ఈ చేదు నిజాన్ని కళ్లకు కడుతున్నాయి.



**గణాంకాలు చెబుతున్న వాస్తవం**

1960వ దశకంలో అమెరికాలో పరిస్థితి చూస్తే 30 ఏళ్ల వయసు నిండకముందే పెళ్లి చేసుకుని, సొంత ఇల్లు కలిగి ఉన్న వారు దాదాపు 52 శాతం ఉండేవారు. అంటే ప్రతి ఇద్దరిలో ఒకరు ఈ మైలురాయిని చేరుకునేవారు. కానీ నేడు ఆ సంఖ్య భారీగా పడిపోయి కేవలం 12 శాతానికి పరిమితమైంది. అంటే గత ఆరు దశాబ్దాల్లో యువత జీవన ప్రమాణాలు, ప్రాధాన్యతల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయని స్పష్టమవుతోంది. ఈ మార్పుకు ప్రధాన కారణాలున్నాయి.

**ఆకాశాన్నంటుతున్న ఇళ్ల ధరలు**

ప్రస్తుతం అమెరికాలో ఇళ్ల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. గతంతో పోలిస్తే రియల్ ఎస్టేట్ రంగాలు ఊహించని విధంగా పెరగడం.. గృహ రుణాలపై వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో యువత ఇల్లు కొనాలనే ఆలోచననే విరమించుకుంటున్నారు. మధ్యతరగతి కుటుంబాలకు కూడా డౌన్ పేమెంట్ చెల్లించడం భారంగా మారింది.

**విద్యార్థి రుణాల గుదిబండ**

అమెరికాలో ఉన్నత విద్య ఎంతో ఖరీదైనది. చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చేసరికి సగటు యువకుడిపై వేల డాలర్ల విద్యార్థి రుణాల భారం ఉంటోంది. కెరీర్ ప్రారంభం లోనే అప్పులతో జీవితాన్ని మొదలుపెడుతున్న యువత, ఆ అప్పులు తీర్చడానికే ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప కొత్తగా ఇల్లు కొని మరో అప్పులో కూరుకుపోవడానికి సిద్ధంగా లేరు.

**మారుతున్న సామాజిక దృక్పథం**

పెళ్లి విషయంలో యువత ఆలోచనా ధోరణిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు సామాజిక బాధ్యతగా భావించిన పెళ్లిని, ఇప్పుడు వ్యక్తిగత స్వేచ్ఛ, ఆర్థిక స్థిరత్వం తర్వాతే అని భావిస్తున్నారు. కెరీర్‌లో స్థిరపడటం, ప్రపంచాన్ని చుట్టిరావడం, నచ్చిన విధంగా జీవించడం వంటి అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో వివాహ వయసు 30 ఏళ్లు దాటుతోంది.

**ఆర్థిక అనిశ్చితి .. ద్రవ్యోల్బణం**

పెరుగుతున్న జీవన వ్యయం, ఉద్యోగ భద్రతపై ఆందోళనలు యువతను రిస్క్ తీసుకోకుండా అడ్డుకుంటున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా రోజువారీ ఖర్చులే తడిసి మోపెడవుతుంటే స్థిరమైన ఆస్తుల వైపు మొగ్గు చూపడం కష్టతరంగా మారుతోంది.

**నిపుణులు ఏమంటున్నారు?**

ఆర్థికవేత్తలు.. సామాజిక విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. "సక్సెస్" అనే పదానికి యువత కొత్త అర్థాన్ని వెతుక్కుంటున్నారు. కేవలం పెళ్లి, ఇల్లు మాత్రమే విజయానికి చిహ్నాలు కావని, కెరీర్ ఎదుగుదల అనుభవాలే ముఖ్యమని వారు నమ్ముతున్నారు. అయితే ప్రభుత్వం ఇళ్ల ధరలను నియంత్రించకపోతే లేదా ఆర్థిక వెసులుబాటు కల్పించకపోతే, భవిష్యత్ తరాలకు 'సొంత ఇల్లు' అనేది కేవలం పుస్తకాల్లోని కలగానే మిగిలిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి అమెరికన్ డ్రీమ్ తన పాత రూపాన్ని కోల్పోయి, మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త రూపు సంతరించుకుంటోంది. 30 ఏళ్లలోపు స్థిరపడటం అనేది ఇప్పుడు ఒక అచీవ్‌మెంట్ కాదు, ఒక అరుదైన అదృష్టంగా మారుతోంది.

# 71 ఏళ్ల వయస్సులో నీట్ పరీక్ష.. తల్లి ఆఖరి కోరిక తీర్చేందుకు సిద్ధమైన కొడుకు..

జీవితంలో కలలు కనడానికి వయసుతో సంబంధం లేదని తరుచూ వింటాం.. కానీ అప్పుడప్పుడు మాత్రమే చూస్తాం.. ఇలాంటిదే మనకు చూపించాడు. ఒక వ్యక్తి ఆ మాటను అక్షరాలా నిజం చేసి చూపించడమే కాకుండా, తన 71 ఏళ్ల వయసులో ప్రపంచమే విస్తుపోయే సాహసం చేశారు. మనవడి వయసున్న విద్యార్థుల మధ్య కూర్చొని, తన ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి ఆయన చూపిన అచంచల పట్టుదల వెనుక ఉన్న ఆసక్తికర కథ తెలిస్తే ముక్కున వేలేసుకుంటారు. సమాజం విధించిన వయసు పరిమితులను తుడిచివేస్తూ, ఒక గొప్ప లక్ష్యం కోసం ఆయన చేసిన ప్రయాణం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తుంది. కలలు కనడానికి వయసు అడ్డంకి కాదని, వాటిని నిజం చేసుకోవడానికి ఎప్పుడూ ఆలస్యం కాదని నిరూపించారు లక్నోకు చెందిన 71 ఏళ్ల అశోక్ బహార్. ఆయన తన తల్లికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి ఈ వయసులో వైద్య విద్య ప్రవేశ పరీక్ష అయిన నీట్ కు హాజరయ్యారు.





**కొడుకు నిబద్ధత**

అశోక్ బహార్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఒక బలమైన సెంటిమెంట్ ఉంది. అశోక్ బహార్ ను ఒక డాక్టరుగా చూడాలనేది ఆయన తల్లి ఆఖరి కోరిక. తన తల్లి ఆశయాలను నెరవేర్చడమే లక్ష్యంగా ఆయన ఈ వయసులో పుస్తకాలు పట్టి మళ్లీ విద్యార్థిగా మారారు. వయసు పెరిగినా, బాధ్యతలు ముగిసినా తన తల్లికి ఇచ్చిన మాట మాత్రం ఆయన మరచిపోలేదు. పరీక్షా కేంద్రంలో 71 ఏళ్ల వృద్ధుడు పరీక్ష రాయడానికి రావడంతో అక్కడ ఉన్న వారంతా ఆశ్చర్యపోయారు: 17, 18 ఏళ్ల విద్యార్థుల మధ్య కూర్చుని ఆయన ఏకాగ్రతతో పరీక్ష రాశారు. ఆయన పట్టుదలను చూసి తోటి విద్యార్థులు, పరీక్షా సిబ్బంది సైతం అభినందించారు.

**ఓడిపోయామని ఆగిపోయే వారికి ఒక పాఠం**

ప్రస్తుత పోటీ ప్రపంచంలో చిన్న చిన్న పరీక్షల్లో తప్పితేనే కుంగిపోయే యువతకు అశోక్ బహార్ కథ ఒక పెద్ద ఇన్‌స్పిరేషన్. కలలు కనడానికి, వాటిని నిజం చేసుకోవడానికి వయసు ఎప్పుడూ అడ్డు కాదని ఆయన నిరూపించారు. వయసు అయిపోయిందని ఆశలు వదులుకునే వారికి ఈ పెద్దాయన ఒక సజీవ సాక్ష్యంలా నిలిచారు. ఓడిపోయామని ఆగిపోకుండా, కొత్తగా ప్రయత్నించే గుణం మనిషిని ఎప్పుడూ యవ్వనంగా ఉంచుతుందని ఆయన చాటిచెప్పారు. అశోక్ బహార్ నీట్ పరీక్షలో విజయం సాధిస్తారా లేదా అన్నది పక్కన పెడితే, ఆయన చూపిన చొరవ మరియు తల్లిపై ఆయనకున్న అనురాగం నిజంగా శ్లాఘనీయం. లక్షల మంది పోటీ పడే ఈ కఠినమైన పరీక్షను ఎదుర్కోవడానికి ఆయన సిద్ధపడటమే ఒక పెద్ద విజయం.

# 20 ఏళ్ల క్రితం భద్రపరిచిన కణజాలంతో వీర్యకణాల ఉత్పత్తి! వైద్య రంగంలో అద్భుతం..

వైద్య రంగంలో ఇదొక అద్భుతమైన మలుపనే చెప్పాలి. చిన్నతనంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడి, కీమోథెరపీ వల్ల భవిష్యత్తులో సంతానోత్పత్తి సామర్థ్యాన్ని కోల్పోయే ముప్పున్న అబ్బాయిలకు ఈ పరిశోధన గొప్ప ఆశాదీపంగా మారింది. దాదాపు 20 ఏళ్ల క్రితం గడ్డకట్టించిన కణజాలాన్ని తిరిగి అమర్చినప్పుడు అది సజీవంగా ఉండి, వీర్యకణాలను ఉత్పత్తి చేయడం అనేది శాస్త్రవేత్తల పట్టుదలకు నిదర్శనం.

బాల్యంలో తీవ్రమైన అనారోగ్య కారణాల వల్ల సంతానోత్పత్తి సామర్థ్యం కోల్పోయిన ఒక వ్యక్తికి, 20 ఏళ్ల క్రితం భద్రపరిచిన అతని సొంత వృషణ కణజాలాన్ని విజయవంతంగా మార్పిడి చేశారు. ఈ ప్రయోగం ద్వారా అత్యాధునిక 'క్రయోప్రిజర్వేషన్' పద్ధతి భవిష్యత్తులో ఎంతోమందికి తండ్రి అయ్యే అవకాశాన్ని కల్పిస్తుందని నిరూపితమైంది.



**10 ఏళ్ల బాలుడి నుంచి 27 ఏళ్ల యువకుడి వరకు**

ఈ పరిశోధనలో ఒక రోగి యొక్క సుదీర్ఘ ప్రయాణం దాగి ఉంది. 2008లో, సికిల్ సెల్ వ్యాధికి చికిత్స పొందుతున్న 10 ఏళ్ల బాలుడి నుండి వృషణ కణజాలాన్ని సేకరించి స్తంభింపజేశారు. ఆ బాలుడు మూడు సంవత్సరాల కీమోథెరపీ, ఎముక మజ్జ మార్పిడి వంటి కఠినమైన ప్రక్రియలకు గురయ్యాడు, దీనివల్ల అతని సహజ సంతానోత్పత్తి దెబ్బతింది. 27 ఏళ్ల వయస్సులో, అతను సంతానోత్పత్తి చికిత్స కోరగా, భద్రపరిచిన కణజాలాన్ని కరిగించి తిరిగి అతని శరీరంలోకి అమర్చారు. ఒక సంవత్సరం తర్వాత నిర్వహించిన పరీక్షల్లో ఆ కణజాలం విజయవంతంగా వీర్యకణాలను ఉత్పత్తి చేస్తున్నట్లు కనుగొన్నారు.

**శాస్త్రీయ సవాలు**

యుక్తవయస్సుకు రాని అబ్బాయిలలో సంతానోత్పత్తిని కాపాడడం శాస్త్రవేత్తలకు పెద్ద సవాలుగా ఉండేది. యవ్వనానికి ముందే వీర్యకణాల ఉత్పత్తి ప్రారంభం కాదు.. కాబట్టి ఆ సమయంలో కేవలం అపరిపక్వ కణజాలాన్ని మాత్రమే భద్రపరచగలరు. అయితే, ఈ పరిశోధన ద్వారా అపరిపక్వ కణజాలం దీర్ఘకాలం గడ్డకట్టిన స్థితిలో మనుగడ సాగించగలదని, మార్పిడి తర్వాత శరీరంలో రక్తనాళాలను పునరుద్ధరించుకుని శుక్రకణోత్పత్తిని ప్రారంభించగలదని నిరూపితమైంది. ఈ ప్రక్రియ అత్యంత జాగ్రత్తతో నిర్వహించబడింది. కణజాలాన్ని రోగి వృషణాలలో మరియు వృషణకోశంలో అంటుకట్టారు. మార్పిడి చేసిన కణజాలం సాధారణ నిర్మాణాన్ని కాపాడుకొని, సంపూర్ణంగా వీర్యకణాలను ఉత్పత్తి చేయడం ప్రారంభించింది. సేకరించిన శు క్రకణాలు అండాన్ని ఫలదీకరణం చేయగలవా లేదా అనేది ఇంకా నిర్ధారించాల్సి ఉన్నప్పటికీ, అవి చూడటానికి సాధారణంగానే ఉన్నాయని పరిశోధకులు తెలిపారు.ఽప్రస్తుతం ఈ ప్రక్రియ ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నప్పటికీ, బెల్జియంలోని వ్రిజే యూనివర్సిటీ బ్రస్సెల్ శాస్త్రవేత్తలు సాధించిన ఈ విజయం ప్రపంచవ్యాప్తంగా వేలాది మందికి కొత్త ఆశను చిగురింపజేస్తోంది. రాబోయే పదేళ్లలో, చిన్నతనంలో ఇలా కణజాలాన్ని భద్రపరుచుకున్న వారు పెద్దయ్యాక తండ్రి కావడానికి ఈ పద్ధతి ఒక ప్రధాన మార్గంగా మారే అవకాశం ఉంది.

# అమ్మాయిలకు అమెజాన్ బంపర్ ఆఫర్

దేశంలోని తక్కువ ఆదాయ నేపథ్యం ఉన్న మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు దిగ్గజ ఈ-కామర్స్ సంస్థ అమెజాన్ ఇండియా 'అమెజాన్ ఫ్యూచర్ ఇంజినీర్' (AFE) ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ స్కాలర్‌షిప్‌లు అందుకున్న అమ్మాయిలు వీచీజ కంపెనీల్లో భారీగా పొందటంతో ఇదే ఊపులో అమెజాన్ ఈ ప్రోగ్రాంను భారీగా విస్తరించింది. 2026 విద్యా సంవత్సరానికి గానూ కొత్తగా 500 స్కాలర్‌షిప్‌లను ప్రకటిస్తూ, మొత్తం లబ్ధిదారుల సంఖ్యను 2,200కు పెంచింది. ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థినులకు నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్య కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయంతో పాటు కెరీర్ గైడెన్స్ కూడా అందిస్తుంది.



**4.8 మిలియన్ల మంది అమ్మాయిలకు చేరువ**

అమెజాన్ ఈ ప్రతిష్టాత్మక ప్రోగ్రామ్ కోసం 2022 నుండి ఇప్పటివరకు సుమారు రూ. 50 కోట్లు వెచ్చించింది. కేవలం ఇంజినీరింగ్ విద్యార్థులే కాకుండా, దేశవ్యాప్తంగా 50 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 4.8 మిలియన్ల మంది విద్యార్థులకు కంప్యూటర్ సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించింది. బీఈ/బీటెక్ లోని కంప్యూటర్ సైన్స్ అనుబంధ విభాగాలు చదువుతున్న పేద విద్యార్థినులకు రూ. 2 లక్షల ఆర్థిక సాయంతో పాటు చదువుకు అవసరమైన ల్యాప్‌టాప్‌లను కూడా అమెజాన్ సమకూరుస్తుంది. అమెజాన్ ఇంజినీర్ల ద్వారా ప్రత్యక్ష గైడెన్స్, బూట్‌క్యాంప్‌ల ద్వారా సాంకేతిక శిక్షణ, 'అమెజాన్ విమెన్ ఆఫ్ ది వరల్డ్' ద్వారా వెబినార్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. రెండో సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థినులు అమెజాన్‌లో ఎనిమిది వారాల పాటు పెయిడ్ ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం పొందుతారు. ఇది వారికి కార్పొరేట్ పనితీరుపై అవగాహన కల్పిస్తుంది.

**ప్లేస్‌మెంట్లలో సత్తా చాటిన తొలి బ్యాచ్**

2025లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న ఈ పథకం మొదటి బ్యాచ్ విద్యార్థినులు అద్భుత ఫలితాలను సాధించారు. ఏకంగా 89 శాతం మంది విద్యార్థినులు అమెజాన్‌తో పాటు పలు ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారు. ముఖ్యంగా టైర్-2, టైర్-3 నగరాలకు చెందిన వారు, తమ కుటుంబంలోనే తొలిసారిగా కాలేజీ విద్యను అభ్యసించిన వారు ఈ విజయాల్లో ముందుండటం విశేషం. ఈ విజయాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రోగ్రాం ద్వారా మరింత మంది అమ్మాయిలకు అండగా నిలిచేందుకు ఈ ఏడాది స్కాలర్‌షిప్‌లను మరో 500 వరకు పెంచింది అమెజాన్.

# మరోసారి పెరగనున్న ఏసీ ధరలు




రాబోయే నెలల్లో ఏసీ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రముఖ ఎయిర్ కండీషనర్ల తయారీ సంస్థ బ్లూస్టార్ ఎండీ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) వెస్ట్రన్ రీజియన్ ఛైర్మన్ వీర్ ఎస్ అద్వానీ స్పష్టం చేశారు. రాగి, అల్యూమినియం, ఉక్కు వంటి కీలక ముడిసరుకుల ధరలు గణనీయంగా పెరగడం, అలాగే కొత్త ఇంధన సామర్థ్య నిబంధనలు అమలులోకి రావడం వల్ల తయారీ ఖర్చులు భారీగా పెరిగాయి. పరిశ్రమలో ధరలు ఇప్పటికే 14--16 శాతం వరకు పెరిగాయని, ఇది దాదాపు ఒక దశాబ్దం తర్వాత అత్యధిక పెరుగుదల అని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి నుంచి కొత్త ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రమాణాలు అమల్లోకి వచ్చాయి. వీటికి అనుగుణంగా తయారీని చేపట్టే క్రమంలో ధరల పెరుగుదలపై ప్రభావం చూపుతున్నాయి. గత కొద్ది నెలల్లో మార్కెట్లో ఉన్న ఉత్పత్తుల్లో చాలావరకు పాత ప్రమాణాలకు చెందినవే కావడంతో ధరల ప్రభావం పూర్తిగా వినియోగదారులకు బదిలీ కాలేదు. కానీ కొత్త ప్రమాణాల ప్రకారం తయారయ్యే ఉత్పత్తులు ఎక్కువ ఖర్చుతో ఉండటంతో, రానున్న రోజుల్లో ధరలు మరింత పెరగడం అనివార్యమని ఆయన స్పష్టం చేశారు.

# జ్యోతిష్యం: మేషరాశిలో బుధుడు.. సూర్యుడు సంచారం.. బుధాదిత్యయోగంతో దశ తిరిగే రాశులు ఇవే..!





మేష రాశిలో సూర్యుడు... బుధుడు కలవడం వలన బుధాదిత్య యోగం ఏర్పడింది. ఈ రెండు గ్రహాలు అక్కడ ఈ నెల 14 వరకు ఉంటాయి. బుధుడు.. సూర్యుడు కలవడం జ్యోతిష్య శాస్త్రంలో ఎంతో ప్రాధాన్యత ఉందని పండితులు చెబుతున్నారు. సూర్యుడికి కి ఉచ్ఛ క్షేత్రంమైన ఈ రాశిలో బుధాదిత్య యోగం ఏర్పడడం వల్ల ఝయం సాధిస్తారు. ప్రభుత్వ ఉద్యోగం ఎదురు చూసే వారు గుడ్ న్యూస్ వింటారు. ప్పటి నుంచో ఎదురు చూస్తున్న ప్రమోషన్ లభిస్తుంది. అధికారుల నుంచి ప్రశంసలు అందుకోవడమే కాకుండా.. విదేశీ ప్రయాణం చేసే అవకాశం ఉంది. పూర్వీకుల ఆస్తి రావడంతో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టే అవకాశం ఉంది. పెళ్లి కోసం ఎదురు చూస్తున్న వారికి ఆశించిన సంబంధం కుదురుతుంది. చేతి వృత్తుల వారికి అధికంగా ఆర్డర్లు రావడంతో కష్టాలు తీరతాయని పండితులు చెబుతున్నారు కర్కాటక రాశి: బుధాదిత్య యోగం ఈ రాశి వారికి బాగా కలిసి వస్తుంది. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా కూడా ఆదాయం బాగా పెరుగుతుంది. రావలసిన డబ్బు తప్పకుండా చేతికి అందుతుంది. బాకీలు, బకాయిలు వసూలవుతాయి. కొత్త వస్తువులు కొనుగోలు చేస్తారు. కొత్తగా పరిశోధనలు ప్రారంభించేందుకు ఇది అనుకూలమైన సమయం. కీలక వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఉద్యోగులకి కూడా కలిసి వస్తుంది. ఇన్వెస్ట్ చేయడానికి కూడా ఇది మంచి సమయం. వ్యాపారంలో కూడా లాభాలు ఎక్కువగా వస్తాయి.నిరుద్యోగులకి కొత్త అవకాశాలు వస్తాయి. ఉద్యోగస్తులకు ప్రమోషన్లు వచ్చే అవకాశం ఉంది. ఆదాయం బాగా వృద్ధి చెందుతుంది. ఆశించిన వ్యక్తితో పెళ్లి సంబంధం కుదురుతుంది. నిరుద్యోగులు శుభవార్తలు వింటారు. సింహ రాశి: బుధాదిత్యయో గం వలన ఈ రాశి వారికి ఆర్థిక, వ్యక్తిగత సమస్యలు పరిష్కారం అయి, మనశ్శాంతి ఏర్పడుతుంది.యి. వృత్తి, వ్యాపారాలు బాగా బిజీగా సాగిపోతాయి. శుభవార్తలు ఎక్కువగా వింటారు.సమాజంలో కీర్తి.. గౌరవం.. ప్రతిష్ఠ పెరుగుతుంది. కొత్తగా ఆదాయ మార్గాలు ఏర్పడంతో .. ఇబ్బందులు తీరుతాయి. కొన్ని కొత్త వనరులు ఏర్పడుతాయి. కొత్త ఆలోచనలతో తీసుకున్న నిర్ణయాలు.. కొత్త ప్రణాళికలు కలసి వస్తాయి. ఉద్యోగస్తులకు అధికారుల మద్దతు పుష్కలంగా ఉంటుంది. ప్రమోషన్ రావడం.. వేతనం పెరగడం ... కొన్ని కొత్త బాధ్యతలు తీసుకోవలసి వస్తుంది. వ్యాపారస్తులకు అన్ని విధాల కలసి వస్తుంది. అనుకోకుండా లాభాలు వస్తాయని జ్యోతిష్య పండితులు చెబుతున్నారు. ధనుస్సు రాశి : మేషరాశి పంచమ స్థానంలో బుధుడు..

సూర్యుడు కలవడం వలన ఈ రాశివారికి డిమాండ్ పెరుగుతుంది. నిరుద్యో గులు ఆశించిన దాని కంటే మంచి ఉద్యోగం సంపాదించుకునే వీలుంది. తండ్రికి కలిసి వస్తుంది.ఉద్యోగంలో ఉన్నత పదవులు లభిస్తాయి. రాజకీయాలు, ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఉన్నవారికి వైభవం పెరుగుతుంది. బుధాదిత్య యోగం వలన ప్రభావంతో ప్రతి పనిలోనూ మీ వెంటే విజయం ఉంటుంది. విదేశాలకు వెళ్లే వారికి అనుకూలంగా ఉండటమే కాకుండా.. లాభదాయకంగా ఉంటుంది. ఉద్యోగస్తుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఎంతో కాలంగా నిలిచిపోయిన పనులు పూర్తవుతాయి. వ్యాపారస్తులకు ఒక్కసారిగా... అనుకోకుండా లాభాలు వస్తాయి. ఇంట్లో శుభకార్యాలు జరిగే అవకాశం ఉంది. తోబుట్టువుల మధ్య విబేధాలు తొలగి ఆస్తి సమస్యలు పరిష్కారమవుతాయి. . మీ పాత బంధువులను కలిసే అవకాశంతోపాటు.. . కొత్త వాహనాలు కొనుగోలు చేసే అవకాశాలు ఉన్నాయని పండితులు చెబుతున్నారు.

మకర రాశి : చతుర్థ స్థానంలో బుధాదిత్య యోగం ఏర్పడటం వలన ఈ రాశి వారికి ఆస్తి సంబంధమైన సమస్యలు పరిష్కారం అవుతాయి. సామాజికంగా కూడా మంచి గుర్తింపు రావడం జరుగుతుంది. జీవిత భాగస్వామికి ఆస్తి కలిసి వచ్చే అవకాశం ఉంది. జీవితంలో అనేక మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థికంగా బలపడటంతో... గతంలో ఉన్న బాకీల నుంచి విముక్తి పొందుతారు. ఉద్యోగస్తులకు కొత్త బాధ్యతలతో పాటు ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. వృత్తి పరంగా పురోగతి ఉంటుంది. వ్యాపారస్తులు లాభాల బాటలో పయనిస్తారు. కొత్తగా పెట్టుబడులు పెడితే మూడు రెట్లు లాభాలు వస్తాయని పండితులు సూచిస్తున్నారు. కొత్తగా భూమి లేదా ఇల్లు కొనుగోలు చేసే అవకాశం ఉంది. కుటుంబసభ్యులతో కలిసి పెండింగ్ పనులు పూర్తి చేస్తారు. విహార యాత్రలు చేయడంతో కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం ఉంటుంది.

# క్యాష్ ఈజ్ కింగ్



దేశంలో నగదు వినియోగం మళ్లీ పుంజుకుంటోంది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తొలి 15 రోజుల్లో చలామణిలో ఉన్న కరెన్సీ రూ. 610 బిలియన్ మేర పెరిగి మొత్తం విలువ రూ. 42.3 లక్షల కోట్లకు చేరుకుంది. గతేడాదితో పోలిస్తే ఇది 11.8 శాతం పెరిగింది. అంతేకాకుండా 2017 తర్వాత ఇదే అత్యధికం. దేశీయంగా ఆర్థిక కార్యకలాపాలు తిరిగి బలపడుతున్న సంకేతాలకు ఈ గణాంకాలు రుజువుని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పెరుగుదల వెనుక ముఖ్య కారణం గ్రామీణ డిమాండ్ బలపడటం. తక్కువ వడ్డీ రేట్లు, పెరిగిన ఖర్చు సామర్థ్యం గ్రామీణ ప్రాంతాల్లో నగదు వినియోగాన్ని పెంచాయి. అదనంగా, కొన్ని నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గింపు కూడా వినియోగానికి మద్దతిచ్చాయని గ్రూప్ చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్ సౌమ్య కాంతి ఘోష్ అన్నారు. అయితే, నగదు వినియోగం పెరగడం వల్ల బ్యాంకింగ్ వ్యవస్థలో ద్రవ్య లభ్యతపై ఒత్తిడి ఏర్పడవచ్చు. ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థలో మిగులు ద్రవ్యం ఉంది. కరెన్సీ చలామణి ఇదే స్థాయిలో కొనసాగితే, ఆర్‌బీఐ ద్రవ్య నిర్వహణకు సవాలు ఎదురవుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు.

# ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి ఎగుమతులు



అంతర్జాతీయ వాణిజ్య అనిశ్చితి, భౌగోళిక రాజకీయ పరిణామాల ఒత్తిడి ఉన్నప్పటికీ భారతీయ ఎగుమతులు స్థిరమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం వస్తు, సేవల ఎగుమతులు 4.6 శాతం పెరిగి 863.11 బిలియన్ డాలర్ల(రూ. 81.47 లక్షల కోట్ల)తో ఆల్‌టైమ్ రికార్డు గరిష్టానికి చేరాయి. ఇది గతేడాది నమోదైన 825.26 బిలియన్ డాలర్లతో పోలిస్తే గణనీయమైన పెరుగుదల అని వాణిజ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేవలం వస్తువుల ఎగుమతుల్లో మాత్రమే వృద్ధి మోస్తరుగా ఉంది. 2025-26లో 0.93 శాతం స్వల్ప వృద్ధితో 441.78 బిలియన్ డాలర్ల(రూ. 41.72 లక్షల కోట్ల)కు చేరాయి. ప్రపంచ వాణిజ్యంలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ ఎగుమతులు స్థిరంగా కొనసాగడం సానుకూల పరిణామమని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఇక, సేవల ఎగుమతులు 8.71 శాతం పెరిగి 421.32 బిలియన్ డాలర్ల(రూ. 39.80 లక్షల కోట్ల)తో రికార్డు స్థాయికి చేరాయి. ముఖ్యంగా ఐటీ సేవలు, బిజినెస్ సొల్యూషన్స్, ప్రొఫెషనల్ సేవలకు గ్లోబల్ డిమాండ్ పెరగడం దీనికి కారణం. ఇది భారత సేవా రంగం ప్రపంచ మార్కెట్లో మరింత బలపడుతున్న సంకేతాలు ఇస్తోందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు




రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో ఈ రోజు(మే 06) పెట్రోల్, డీజిల్ ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. తెలంగాణలోని హైదరాబాద్‌లో ఈరోజు(బుధవారం) పెట్రోల్ ధర లీటరుకు రూ.107.50, డీజిల్ ధర రూ. 95.70గా ఉంది. హైదరాబాద్‌లో నిన్నటితో పోలిస్తే డీజిల్ ధరలో కూడా ఎలాంటి మార్పు నమోదు కాలేదు. ఇక, వరంగల్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.107.08 కాగా లీటర్ డీజిల్ ధర రూ.95.34గా ఉంది. అలాగే.. ఏపీలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నంలో లీటర్ పెట్రోల్ ధర రూ.108.35, లీటర్ డీజిల్ ధర రూ. 96.22గా ఉంది. విజయవాడలో లీటర్ పెట్రోల్ ధర రూ.109.64, లీటర్ డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ ధరలు ఇవే ఉన్నాయి.

# పెదాలు ఎందుకు పగులుతాయి.. తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవే..!



పెదాలు ఎండిపోయి, పగిలిపోతుంటే మనం ఏం చేస్తాం? వెంటనే లిప్ బామ్ రాసుకుంటాం కదా! అయితే ఆ పెదాలు ఎందుకు పగులుతున్నాయో ఎప్పుడైనా ఆలోచించారా? పెదాలు పగలడానికి కారణాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..

తనకు కావాల్సిన నీళ్లను చర్మం నుంచి తీసుకొని బాడీ హైడ్రేటెట్?గా ఉండటానికి ప్రయత్నిస్తుంది. అలాంటప్పుడే చర్మం పొడిగా మారుతుంది. ఆ క్రమంలోనే పెదాలు కూడా పగులుతాయి. పెదాలు పగులుతున్నాయంటే శరీరానికి సరిపడా నీళ్లు అందడం లేదని అర్థం. అందుకే రోజుకి మూడున్నర నుంచి నాలుగు లీటర్ల నీళ్లు తాగాలి. స్కిన్ ప్రొడక్ట్ పడటం లేదంటే దాన్ని పక్కన పెట్టాలి. పెట్రోలియం జెల్లీ లాంటి ప్రొడక్ట్స్ వాడాలి. స్కిన్ ప్రొటక్షన్ ఫ్యాక్టర్ ఉన్న లిప్ బామ్ వాడాలి. కొబ్బరి నూనె, ఆల్మండ్ ఆయిల్ కూడా బాగా పనిచేస్తాయి. పెదాలు కొరకడం, నాలుకతో తడపడం లాంటివి మానాలి.

**పెదాలు పగలడానికి కారణాలు**

పౌష్టిక ఆహారం తీసుకోకపోవడం వల్ల విటమిన్లు సరిగ్గా అందకపోవడం.

పెదాలను నాలుకతో తరచూ తడుపుతూ ఉండటం.

వాతావరణం (ఎండాకాలం, చలికాలం పెదాలు ఎక్కువగా పగులుతాయి)

ఏదైనా ప్రొడక్ట్ పడకపోవడం.

డీ హైడ్రేషన్.

వీటిల్లో మనం తక్కువగా పట్టించుకొనేది...

'డీ హైడ్రేషన్' గురించి మామూలుగానే నీళ్లు శరీరానికి ఎంతో అవసరం. మనం తాగే నీళ్ల కన్నా ఒంట్లోంచి బయటికెళ్లిపోయే నీళ్లే ఎక్కువైనప్పుడు..

# : వేడికి తట్టుకోలేకపోతున్నారా.. పాటించాల్సిన చిట్కాలు ఇవే..!




నీడపట్టున.. ఆరోగ్యంగా వేసవికి అనుగుణంగా తేలికగా జీర్ణమయ్యే ఫుడ్ తినాలి. అప్పుడే సీజనల్ డిసీజ్ ల నుంచి తప్పించుకోవచ్చు.. సమ్మర్? సీజన్? లో పాటించాల్సిన చిట్కాల గురించి తెలుసుకుందాం..!

నీళ్లు తాగాలి : వేసవిలో గంట గంటకూ నీళ్లు తా గుతుండాలి. పెద్దవాళ్లయితే రోజుకు సుమారు ఆరు లీటర్ల నీళ్లు తాగాలి. పిల్లలు రెండు లీటర్లకు పైగా తాగాలి.

డీహైడ్రేషన్ కాకుండా : వేసవిలో కూరగాయలు తినాలి. 80శాతం నీళ్లు ఉండే పుచ్చకాయతో పాటు ద్రాక్ష, కర్బూజా లాంటి ఫ్రూట్స్ తినాలి. వేసవిలో జీర్ణశక్తి మందగిస్తుంది. కాబట్టి మసాలా, వేపుళ్లు, నాన్వెజ్ వంటి హెవీ ఫుడ్ తగ్గించాలి.

బయటకెళ్లాల్సి వస్తే : ఎండకు బయటకు వెళ్తే కళ్లకు సన్ గ్లాసెస్ పెట్టుకోవాలి. ముఖాన్ని తుండు లేదా స్కార్ఫ్? తో కప్పుకోవాలి. పుదీనా రసాన్ని నీళ్లలో కలిపి, అందులో ఒక నిమ్మకాయ రసం పిండి తాగాలి.

కూల్ డ్రింక్స్ వద్దే వద్దు : కూల్డ్రింక్స్, ఎనర్జీ డ్రింకు బదులు కొబ్బరి నీళ్లు, మజ్జిగ, లస్సీ, పళ్ల రసాలు, నిమ్మరసాలను ఐస్ క్యూబ్స్ కలపకుం డా తాగాలి. కాఫీ, టీల్లోని కెఫిన్ వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది.

సూప్స్ : దోసకాయతో చేసిన సూప్? ను భోజనానికి ముందు తాగితే ఆకలి పెరుగుతుంది. మొక్కజొన్నలు, మొలకెత్తిన పెసలు, శెనగలు లాంటి వాటిని తింటే మంచిది.. తాజాపండ్లు కలిపిన పెరుగు, ఫ్రూట్ కస్టర్డ్ వంటివి తినడం వల్ల కావాల్సిన ప్రొటీన్లు, క్యాల్షియం అందిస్తాయి.

# స్కిన్ ప్రాబ్లమ్స్.. మగవాళ్లు పాటించాల్సిన చిట్కాలు ఇవే..!



బ్యూటీ టిప్స్ అనగానే గుర్తొచ్చేది ఆడవాళ్లే. మరి మగవాళ్ల మాటేంటి.. అబ్బాయిలకీ బోలెడు స్కిన్ ప్రాబ్లమ్స్ వస్తాయి. వాటికి పరిష్కారాలే ఇవి.. స్మార్ట్ గా కనిపించాలంటే అబ్బాయిలు ఈ టిప్స్ ఫాలో అవ్వాల్సిందే. అబ్బాయిల అందానికి ..మగవాళ్ల చర్మం ఆడవాళ్ల చర్మం కంటే ఎక్కువ జిడ్డుగా ఉంటుంది. అయితే కొందరి చర్మం మాత్రం పొడిబారుతుంది. అందుకే ఏ సీజన్లో అయినా మగవాళ్లు తప్పనిసరిగా మాయిశ్చరైజర్ రాసుకోవాలి. చర్మతత్వాన్ని బట్టి సరైన మాయిశ్చరైజర్ ఎంచుకుని.." రోజుకి రెండుమూడు సార్లు రాయాలి. అలాగే బయటికెళ్తున్నప్పుడు సన్ స్క్రీన్ లోషన్ తప్పనిసరిగా రాసుకోవాలి. అబ్బాయిలంతా ముఖానికి సబ్బులే వాడుతుంటారు. కానీ, సోప్ కన్నా ఫేస్? వాష్ వాడటం మంచిది. సెన్సిటివ్ స్కిన్ వాళ్లు అసలు సబ్బు జోలికే వెళ్లకూడదు. మైక్రో బీడ్స్ కలిగిన ఫేస్ వాష్ లు ట్యాన్? ని పోగొడతాయి. కాబట్టి అలాంటి వాటినే వాడాలి. మగవాళ్ల కోసం ప్రత్యేకంగా తయారుచేసిన ఫేస్? వాష్లను ఎంచుకోవచ్చు.

కొన్ని హెయిర్ జెల్స్? లో ఆల్కహాల్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నేచురల్ ఆయిల్స్?ని కోల్పోయేలా చేస్తుంది. జుట్టు డ్రైగా, డ్యామేజ్ అవడానికి కారణమవుతుంది. అందువల్ల అలాంటి జెల్స్ జోలికి వెళ్లకపోవడమే మంచిది. వాటికంటే కొబ్బరినూనె వాడటం మేలు.

గడ్డం పెంచుకునే అబ్బాయిలు వారానికి రెండుసార్లు షాంపూ, కండిషనర్ ను రాయాలి. ఇవి గడ్డాన్ని స్మూత్ గా ఉంచుతాయి. దురద లేకుండా చేస్తాయి.

ఫేస్ ప్యాక్స్ చర్మంలో పేరుకున్న డెడ్ స్కిన్ సెల్స్ ని తొలగిస్తాయి. చర్మాన్ని హెల్దీగా చేస్తాయి. అందువల్ల వారానికోసారి ఫేస్ ప్యాక్ వేసుకోవాలి. ఇందుకోసం రెండు చార్ కోల్ క్యాప్సుల్స్ తీసుకొని, వాటిని రోజ్ వాటర్ లో కలిపి పేస్ట్ చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు పట్టించాలి. పావుగంట తర్వాత శుభ్రం చేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే చర్మం మృదువుగా, హెల్దీగా ఉంటుంది.

# డైటింగ్ కష్టమనిపిస్తోందా ? ఈజీగా బరువు తగ్గాలా ? ఈ 5 పనులు చేయండి చాలు !



బరువు తగ్గడం అనేది కేవలం కఠినమైన వ్యాయామం వల్ల మాత్రమే కాదు, మనం తినే ఆహారంలో చిన్న చిన్న మార్పులు చేయడం వల్ల కూడా సాధ్యమవుతుంది. మన శరీరానికి కండరాలు పెరగాలన్నా, కడుపు నిండుగా అనిపించాలన్నా ప్రోటీన్ చాలా ముఖ్యం. మనం జంక్ ఫుడ్ తినడానికి ముఖ్య కారణం అది మనకు వెంటనే అందుబాటులో ఉండటమే. అందుకే ప్రోటీన్ ఉన్న ఆహార పదార్థాలను ముందుగానే ఉడికించి ఫ్రిజ్‌లో రెడీ పెట్టుకోవాలని ఆహార నిపుణులు సూచిస్తున్నారు.

అయితే ఉడికించిన గుడ్లు, పనీర్, టోఫు, సోయా, చికెన్ లేదా మాంసం, గ్రీక్ యోగర్ట్ వంటివి ముందుగానే రెడీ చేసి ఉంచుకోవాలి. దీని వల్ల ప్రయోజనం ఏంటంటే ఆకలి వేసినప్పుడు బయటి చిరుతిండ్లు తినకుండా, ఇంట్లో రెడీ ఉన్న ప్రోటీన్ ఆహారాన్ని వెంటనే తినవచ్చు.

**ముందే కట్ చేసి పెట్టుకోండి**

కూరగాయల్లో ఫైబర్ అంటే పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇది మీ జీర్ణక్రియకు మంచిది ఇంకా కడుపు నిండినట్లు భావన కలిగిస్తుంది. కూరగాయలను ముందుగానే వండి పెట్టుకోవడం లేదా కనీసం సలాడ్ కోసం ముక్కలుగా కోసి రెడీ ఉంచుకోవడం వల్ల భోజన సమయంలో కూరగాయలను ఎక్కువగా తీసుకునే అవకాశం ఉంటుంది.

**భోజనం తక్కువగా**

చాలామంది పదే పదే ఏదో ఒకటి తింటూ ఉంటారు. అలా కాకుండా, అవసరమైతే తప్ప తినకూడదని సలహాలు ఇస్తున్నారు నిపుణులు. రోజుకు మూడు పూటల భోజనం సరిపోతుంది. కానీ చాలా ఆకలిగా ఉంటే తప్ప మధ్యలో ఎం తినకండి. ఒకవేళ తినాలనిపిస్తే మధ్యాహ్నానికి, రాత్రికి మధ్యలో చిన్న స్నాక్స్ తీసుకోవచ్చు.

**చిరుతిండిగా పండ్లు**

మధ్యాహ్న భోజనం తర్వాత లేదా సాయంత్రం పూట ఏదైనా తినాలనిపించినప్పుడు సమోసాలు, బిస్కెట్లు లేదా పిజ్జాల జోలికి వెళ్లొద్దు. మీ మూడ్ బాలేనప్పుడు లేదా బోర్ కొట్టినప్పుడు పిజ్జా లాంటివి తినాలనిపిస్తుంది. అలాంటి సమయంలో ఏదైనా ఒక పండు తింటే ఆ కోరిక తగ్గుతుంది ఇంకా కేలరీలు కూడా తక్కువగా అందుతాయి.

**నీళ్లు బాగా తాగండి**

చాలా సార్లు మనకు దాహం వేసినప్పుడు, అది ఆకలి అనుకుని పొరబడి ఏదో ఒకటి తినేస్తుంటాం. దీనివల్ల అనవసరమైన కేలరీలు శరీరానికి చేరుతాయి. కాబట్టి ప్రతిసారి భోజనం చేయడానికి ముందు ఒక గ్లాసు నీళ్లు తాగండి. దీనివల్ల మీరు తక్కువ ఆహారం తింటారు ఇంకా అతిగా తినాలనే కోరిక కంట్రోల్లో ఉంటుంది.

# ఈ సమ్మర్లో ఏసీ అవసరం లేని ఊర్లు: 25 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రత ఉండే 6 చల్లని ప్రదేశాలివే!

ఈ వేసవి కాలంలో ఎండలు మండిపోతున్నప్పుడు, ఎక్కడికైనా చల్లని ప్రదేశాలకు వెళ్లాలని ఎవరికైనా అనిపిస్తుంది. ముఖ్యంగా ఉష్ణోగ్రత 25 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్తే మనసుకి, శరీరానికి హాయిగా, రిలాక్స్ గా ఉంటుంది. అలాంటి అద్భుతమైన 6 పర్యాటక ప్రదేశాల గురించి మీకోసం....



**1. తమిళనాడులోని ఊటీ**

ఊటీని క్వీన్ ఆఫ్ హిల్ స్టేషన్స్ అని కూడా పిలుస్తారు. ఈ ప్రదేశం తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉంది. మార్చి నుండి జూన్ వరకు ఇక్కడ వాతావరణం ఉష్ణోగ్రత 15 నుండి 25 డిగ్రీల మధ్య చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక్కడ అందమైన సరస్సులు, పూల తోటలు, టీ ఎస్టేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయి ఇంకా చూడదగ్గవి. ప్రకృతి ప్రేమికులకు ఇది ఒక స్వర్గం లాంటిది.

**2. ఉత్తరాఖండ్ నైనిటాల్**

ఢిల్లీకి దగ్గరగా ఉండి, తక్కువ సమయంలో వెళ్లిరావడానికి నైనిటాల్ ఒక మంచి ప్రదేశం. ఇక్కడ పగటి వాతావరణం చాలా బాగుంటుంది, రాత్రులు మాత్రం చాలా చల్లగా ఉంటాయి. నైని సరస్సులో బోటింగ్ చేయడం, పురాతన దేవాలయాలను దర్శించడం ఇక్కడి ప్రత్యేకత. స్నో వ్యూ పాయింట్ నుండి హిమాలయాల అందాలను కళ్ళారా చూడదగ్గవి.

**3. హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి**

సాహసాలు చేయాలనుకునే వారికి మనాలి సరైన గమ్యస్థానం. ఇక్కడ ఎప్పుడూ వాతావరణం చల్లగానే ఉంటుంది. మనాలి ప్రత్యేకతలు ఏంటంటే పారాగ్లైడింగ్, స్కీయింగ్ వంటి సాహస క్రీడలకు పెట్టింది పేరు. అటల్ టన్నెల్ అనే ఇంజనీరింగ్ అద్భుతాన్ని కూడా ఇక్కడ చూడవచ్చు.

**4. సిమ్లా**

హిమాచల్ ప్రదేశ్ లోని మరో ప్రాంతం సిమ్లా.. ఇక్కడ ఒకవైపు ప్రశాంతత, మరోవైపు సందడి.. రెండూ కనిపిస్తాయి. ఇక్కడి వాతావరణం పగటిపూట ఆహ్లాదకరంగా, సాయంత్రం వేళల్లో బాగా చల్లగా ఉంటుంది. ఇక్కడ చూడదగ్గవి మాల్ రోడ్, జఖూ హిల్, రిడ్జ్ వంటి ప్రదేశాలు సందర్శనకు బాగుంటాయి. సిటీ లైఫ్ ఎంజాయ్ చేస్తూనే ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చు.

**5. లడఖ్**

విభిన్నమైన దృశ్యాలను చూడాలనుకునే వారు లడఖ్ వెళ్ళవచ్చు. ఇక్కడ పర్వతాలు, ఎడారులు ఒకే చోట కనిపిస్తాయి. ఇక్కడి వాతావరణం ఏడాది మొత్తం చల్లగా ఉంటుంది. లడఖ్ ప్రత్యేకతలు ఏంటంటే పాంగోంగ్ సరస్సు, నుబ్రా వ్యాలీ ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. బైకింగ్, క్యాంపింగ్, రివర్ రాఫ్టింగ్ చేసేవారికి ఇదొక ఫేవరెట్ స్పాట్. అలాగే ఇక్కడి టిబెటన్ వంటకాలు కూడా చాలా రుచిగా ఉంటాయి.

**6. మేఘాలయలోని షిల్లాంగ్**

షిల్లాంగ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఈస్ట్ అని కూడా పిలుస్తారు. ఈ ప్రదేశం అంత అందంగా ఉంటుంది. ఇక్కడి వాతావరణం ఏడాది పొడవునా చల్లగా, ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడి జలపాతాలు, పచ్చని కొండలు, పైన్ అడవులు ఇక్కడ అద్భుతంగా ఉంటాయి ఇంకా చూడదగ్గవి. ఉమియం సరస్సు, లైట్‌లమ్ కాన్యన్స్‌ను సందర్శించడం ఒక మరపురాని అనుభూతినిస్తుంది. ఎండల నుండి తప్పించుకుని కాస్త రిలాక్స్ అవ్వాలనుకుంటే ఈ వేసవిలో ఈ ప్రదేశాలలో ఏదో ఒకటి ప్లాన్ చేసుకోండి !

# ముప్పైలోనే ముడతలు వస్తున్నాయా..? ఈ నేచురల్ టిప్స్‌తో మళ్ళీ యంగ్ గా మారిపోండి !



ఒకప్పుడు మనిషిని చూడగానే, ఎంత వయసు ఉండొచ్చో ఈజీగా చెప్పగలిగేవాళ్లం. 50 ఏళ్లు దాటితే కానీ తల నెరిసేది కాదు. వయసు 60లను క్రాస్ అయ్యాకే చర్మం ముడతలు పడేది. కానీ ఇప్పుడు ముప్పైట్లోనే ఫేస్లో గ్లో ఆటకెక్కిస్తోంది. నలభైలు దాటుతుండగానే చర్మం ముడతలు పడుతోంది. లాక్ డౌన్ టైంలో ఎంతో కొంత ఖాళీ టైం దొరుకుతోంది. దాన్ని సరిగా వాడుకుంటే యంగ్ గా తయారవ్వొచ్చు. అదికూడా ఇంట్లో దొరికే వాటితోనే...

**తేనె, చక్కెర**

ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ చక్కెర కలపాలి. దాంతో ముఖాన్ని సున్నితంగా స్క్రబ్ చేయాలి. 10 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడుక్కోవాలి. ఇలా చేస్తే డెడ్ స్కిన్ తొలగిపోతుంది.

**అల్లం రసం, టీ**

నీళ్లలో టీ పౌడర్ మాత్రమే వేసి మరిగించి, అందులో కొద్దిగా అల్లం రసం కలపాలి. టి చల్లారాక, అందులో దూది ముంచి ముఖంపై రాయాలి. నిమిషం కంటే ఎక్కువసేపు ముఖం మీద ఉంచకూడదు. వెంటనే కడిగేయాలి. స్కిన్ యంగ్ గా కనపడేలా చేసేందుకు 'టీ' ఉపయోగపడుతుంది.

**అరటిపండు, ఆలివ్ నూనె**

పండిన అరటిపండును మెదిపి, ఒక టీస్పూన్ ఆలివ్ నూనె కలపాలి. దీన్ని ముఖానికి ప్యాక్ వేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లని నీళ్లతో కడగాలి. అరటిలో పొటాషియం, జింక్, విటమిన్ 'ఎ, బి, సి, ఇ' లు ఉంటాయి. ఇది చర్మాన్ని యంగ్ గా ఉంచుతుంది. దీనికి తోడు ఆలివ్ ఆయిల్ మాయిశ్చరైజర్లా పనిచేస్తుంది.

**రోజ్ వాటర్, ద్రాక్షరసం**

ద్రాక్షరసంలో కొన్ని చుక్కల రోజ్ వాటర్ కలపాలి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖం మీద రాయాలి. ద్రాక్షలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మాన్ని తాజాగా ఉంచుతాయి.

**నిమ్మరసం, గుడ్డు**

గుడ్డు తెల్లసొనలో ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసాన్ని కలపాలి. ఇందులో దూది ముంచి ముఖం మీద రాయాలి. 20 నిమిషాల తర్వాత, చల్లని నీళ్లతో కడుక్కోవాలి. గుడ్లలో ఉండే ప్రొటీన్లు చర్మాన్ని టైట్ చేస్తాయి. నిమ్మరసం మచ్చలను పోగొడుతుంది.

# ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసులో ఉత్కంఠ... ఏ జట్టు పరిస్థితి ఎలా ఉందంటే?

- రసవత్తరంగా మారిన ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు
- పాయింట్ల పట్టికలో టాప్-4లో పంజాబ్, బెంగళూరు, హైదరాబాద్, రాజస్థాన్
- రేసులోకి బలంగా పుంజుకున్న చెన్నై సూపర్ కింగ్స్
- ఢిల్లీ, కోల్‌కతా, ముంబై జట్లకు ప్రతి మ్యాచ్ 'డూ ఆర్ డై'
- అనేక జట్ల భవిష్యత్తును నిర్ధారించనున్న నెట్ రన్ రేట్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ ప్లేఆఫ్స్ రేసు ఊహించని మలుపులతో అత్యంత రసవత్తరంగా మారింది. లీగ్ దశ ముగింపునకు వస్తున్నా, ఏ జట్టుకూ ఇంకా ప్లేఆఫ్స్ బెర్త్ ఖరారు కాలేదు. గణాంకాల ప్రకారం ఇంకా ఏ జట్టూ అధికారికంగా రేసు నుంచి నిష్క్రమించకపోవడంతో రాబోయే ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగనుంది. ముఖ్యంగా పాయింట్ల పట్టికలో జట్ల మధ్య స్వల్ప తేడాలు మాత్రమే ఉండటంతో నెట్ రన్ రేట్ (చీ==) కీలకంగా మారనుంది.

**అగ్రస్థానంలో పంజాబ్, బెంగళూరు**

ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ (పీబీకేఎస్), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్లు పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. పంజాబ్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, బెంగళూరు 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ రెండు జట్లూ మెరుగైన నెట్ రన్ రేట్‌ను కలిగి ఉండటం వారికి కలిసొచ్చే అంశం. పంజాబ్ తన మిగిలిన 5 మ్యాచ్‌లలో 2 గెలిస్తే సులభంగా అర్హత సాధిస్తుంది. ఇక, ఆర్‌సీబీ (໐1.420)కి ఉన్న భారీ నెట్ రన్ రేట్ వారి ప్రధాన బలం. వారు 2-3 విజయాలు సాధిస్తే ప్లేఆఫ్స్ బెర్త్ ఖాయం.

**మధ్యలో తీవ్ర పోటీ.. పుంజుకున్న చెన్నై**

సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH), రాజస్థాన్ రాయల్స్ (ఆర్‌ఆర్), గుజరాత్ టైటాన్స్ (జీటీ) జట్లు కూడా 12 పాయింట్లతో టాప్ జట్లకు గట్టి పోటీ ఇస్తున్నాయి. అయితే, ఈ మూడు జట్లు పంజాబ్, బెంగళూరు కంటే ఒక మ్యాచ్ అదనంగా ఆడాయి. హైదరాబాద్, రాజస్థాన్ పాజిటివ్ రన్ రేట్‌తో మెరుగైన స్థితిలో ఉండగా, గుజరాత్ టైటాన్స్ నెగటివ్ రన్ రేట్‌తో (-0.147) ఇబ్బంది పడుతోంది. జీటీ ప్లేఆఫ్స్ చేరాలంటే రాబోయే మ్యాచ్‌లలో భారీ విజయాలు నమోదు చేయాల్సి ఉంటుంది.

మరోవైపు, సీజన్‌ను నెమ్మదిగా ప్రారంభించిన చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) చివరి నాలుగు మ్యాచ్‌లలో మూడు గెలిచి రేసులోకి బలంగా పుంజుకుంది. రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలోని ఈ జట్టు, మిగిలిన 4 మ్యాచ్‌లలో కనీసం 3 గెలవడం ద్వారా 16 పాయింట్లతో ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. సీఎస్‌కేకి ఉన్న పాజిటివ్ నెట్ రన్ రేట్ (໐0.151) చివరి దశలో వారికి ఉపయోగపడవచ్చు.

**ఇకపై ప్రతి మ్యాచ్ కీలకమే**

ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ), కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్), ముంబై ఇండియన్స్ (ఎంఐ) జట్ల పరిస్థితి క్లిష్టంగా మారింది. ఢిల్లీకి ఇకపై ఒక్క ఓటమి కూడా వారి అవకాశాలను దెబ్బతీస్తుంది. మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలిస్తేనే వారికి అవకాశం ఉంటుంది. కోల్‌కతా, ముంబయి జట్లు కూడా దాదాపు ఇదే పరిస్థితిలో ఉన్నాయి. ఈ జట్లు మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలవడంతో పాటు ఇతర జట్ల ఫలితాలు కూడా తమకు అనుకూలంగా రావాలని కోరుకోవాలి. ఈ మూడు జట్లకు వారి నెగటివ్ నెట్ రన్ రేట్ పెద్ద అవరోధంగా మారింది. లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్‌ఎస్‌జీ) అద్భుతంగా రాణించి మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలిచినా, వారి అత్యంత దారుణమైన నెట్ రన్ రేట్ (-1.076) కారణంగా ప్లేఆఫ్స్ చేరడం దాదాపు అసాధ్యం.

మొత్తం మీద రాబోయే రెండు వారాలు అభిమానులకు అసలైన టీ20 మజాను పంచనున్నాయి. ప్రతి పరుగు, ప్రతి వికెట్ పాయింట్ల పట్టికను, జట్ల భవిష్యత్తును మార్చే అవకాశం ఉండటంతో ఐపీఎల్ 2026 ప్లేఆఫ్స్ రేసు చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగడం ఖాయం.

# వీఐపీ టికెట్ల రగడ: బెంగళూరులో ఫైనల్ నిర్వహణపై బీసీసీఐ పునరాలోచన

- ఐపీఎల్ 2026 ఫైనల్ వేదికపై సందిగ్ధత
- ఎమ్మెల్యేల ఉచిత టికెట్ల వివాదంతో బెంగళూరుకు గండం
- సమస్య పరిష్కరించకపోతే వేదిక మార్పు తప్పదని బీసీసీఐ హెచ్చరిక
- డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో ఆర్సీబీకి దక్కాల్సిన ఆతిథ్యం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్ తుది అంకానికి చేరుకుంటున్న వేళ, ఫైనల్ మ్యాచ్ వేదికపై తీవ్ర అనిశ్చితి నెలకొంది. కర్ణాటకలో ఎమ్మెల్యేలకు ఉచిత టికెట్ల కేటాయింపుపై చెలరేగిన వివాదం కారణంగా, ఫైనల్ మ్యాచ్‌ను బెంగళూరు నుంచి మరో నగరానికి తరలించే యోచనలో భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం, గత సీజన్ విజేత హోమ్‌గ్రౌండ్‌లోనే ఫైనల్ నిర్వహించడం ఆనవాయితీ. ఈ లెక్కన డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) సొంతగడ్డ అయిన చిన్నస్వామి స్టేడియంలోనే ఫైనల్ జరగాల్సి ఉంది. అయితే, “మేము ప్రజాప్రతినిధులం, వీఐపీలం, క్యూలో నిల్చోలేం” అంటూ కొందరు ఎమ్మెల్యేలు ఉచిత టికెట్ల కోసం డిమాండ్ చేయడం వివాదానికి దారితీసింది. ఈ వ్యవహారంపై బీసీసీఐ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఈ వివాదంపై కర్ణాటక ప్రభుత్వం స్పందించి, ప్రతి ఎమ్మెల్యేకు మూడు టికెట్లు కేటాయిస్తామని సర్దిచెప్పే ప్రయత్నం చేసింది. అయినప్పటికీ, ఈ రాజకీయ రగడ ఫైనల్ వంటి మెగా ఈవెంట్ నిర్వహణకు ఆటంకం కలిగించవచ్చని బీసీసీఐ భావిస్తోంది. “టికెట్ల సమస్యకు పరిష్కారం లభించకపోతే, ఫైనల్ వేదికను మరో నగరానికి తరలిస్తాం” అని బీసీసీఐ వర్గాలు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ప్లేఆఫ్ మ్యాచ్‌లను పంజాబ్, కర్ణాటక రాష్ట్రాల్లో నిర్వహించే అవకాశం ఉన్నప్పటికీ, ఫైనల్ వేదికపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ప్రస్తుతం లీగ్ దశలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, ఆర్సీబీ, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్, గుజరాత్ టైటాన్స్ 12 పాయింట్లతో గట్టి పోటీ ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఫైనల్ వేదికపై బీసీసీఐ అధికారిక ప్రకటన కోసం క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పంజాబ్‌పై హైదరాబాద్ ఘన విజయం.. పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి సన్‌రైజర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**ఐపీఎల్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో ఉప్పల్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 33 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 235 పరుగులు చేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ ఏ దశలోనూ లక్ష్యాన్ని చేధించే ప్రదర్శన కనబరచలేదు. 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 202 పరుగులకే పంజాబ్ కుప్పకూలింది.పంజాబ్ బ్యాట్స్‌మెన్ కూపర్ కానెల్లి ఒంటరి పోరాటం చేశాడు. 59 బంతుల్లోనే 107 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. పంజాబ్ జట్టులో మిగిలిన ఆటగాళ్లు ఎవరూ రాణించలేదు. ఈ గెలుపుతో హైదరాబాద్ పాయింట్ల పట్టికలో పంజాబ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలోకి వచ్చింది. 11 మ్యాచ్‌లకు గాను 7 మ్యాచ్‌లు గెలిచి 14 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. పంజాబ్ కింగ్స్ రెండో స్థానానికి పడిపోయింది.

# జాన్వీ హొయలు ఆ రేంజులో..









సాక్షి మాలిక్ గోల్డెన్ గ్లామర్‌లో టైమ్‌లెస్ గాంభీర్యంతో మెరిసింది

బాలీవుడ్ అందాల నటి జాన్వీ కపూర్ ప్రస్తుతం నటనా రంగంలోనే కాదు.. ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. అటు బాలీవుడ్‌లో తిరుగులేని ఫ్యాషనిస్టాగా గుర్తింపు పొంది.. ప్రతి ఈవెంట్‌లోనూ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తోంది. ఫ్యాషన్ ఇండస్ట్రీ - సినిమాల మధ్య సమతుల్యతను కాపాడుకుంటూ ఒక గ్లోబల్ బ్రాండ్‌గా ఎదిగే దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా జాన్వీ ప్రముఖ పంజాబీ గాయకుడు ఆలపించిన గీతానికి అందమైన ఎక్స్ ప్రెషన్స్ తో ఇమ్మిటేట్ చేస్తూ యూత్ ని టీజ్ చేస్తోంది. ప్రస్తుతం ఈ వీడియో ఇంటర్నెట్ లో వైరల్ గా దూసుకెళుతోంది. ఇక కెరీర్ మ్యాటర్ కి వస్తే.. దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్ర హీరోయిన్‌గా ఎదగాలనే లక్ష్యంతో ఉన్న జాన్వీకి, ఎన్టీఆర్ సరసన నటించిన -దేవర- చిత్రం భారీ విజయాన్ని అందించడమే కాకుండా.. ఇక్కడ బలమైన పునాదిని వేసింది. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన -పెద్ది- సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తుందని భారీ అంచనాలు ఉన్నాయి. ఇందులో రామ్ చరణ్ లాంటి పాన్ ఇండియా హీరోలతో పనిచేయడం జాన్వీ మార్కెట్ వాల్యూను మరింత పెంచుతోంది. -పెద్ది- చిత్ర బృందం ఇప్పటివరకు జాన్వీకి సంబంధించిన విజువల్స్ ని కానీ.. తన పాత్ర స్వభావాన్ని వెల్లడించకుండా సస్పెన్స్ మెయింటెయిన్ చేస్తోంది. అయితే సుకుమార్ రైటింగ్స్ వంటి ప్రతిష్టాత్మక బృందాలు రూపొందిస్తున్న చిత్రాల్లో నాయిక పాత్రలకు అధిక ప్రాధాన్యత ఉంటుంది. జాన్వీ కేవలం గ్లామర్‌కే పరిమితం కాకుండా నటిగా తనలోని కొత్త కోణాన్ని ఆవిష్కరించే అవకాశం ఉందని అభిమానులు ఆశిస్తున్నారు. నటిగా తన అస్తిత్వాన్ని మరింత బలోపేతం చేసుకోవడానికి జాన్వీకి ఇది సదవకాశం.జాన్వీ తన తల్లి శ్రీదేవి నటించిన -జగదేకవీరుడు అతిలోకసుందరి- వంటి క్లాసిక్ చిత్రాల సీక్వెల్స్‌లో నటించాలని అభిమానులు బలంగా కోరుకుంటున్నారు. -పెద్ది- తర్వాత రామ్ చరణ్‌తో కలిసి ఈ ప్రాజెక్ట్‌లో నటించాలని అభిమానులు కోరుకుంటున్నారు. అయితే వైజయంతి అధినేత అశ్వినీదత్ నుండి ఇంకా ఎటువంటి స్పష్టత రాలేదు. ఇటువంటి వారసత్వ బాధ్యతాయుతమైన చిత్రాలు జాన్వీ కెరీర్‌కు మరో పెద్ద మలుపునిస్తాయనడంలో సందేహం లేదు. కెరీర్ ప్రారంభంలోనే ఉత్తరాది- దక్షిణాది వంటి విభిన్న ప్రాంతీయ భాషా చిత్రాలను ఎంచుకోవడం వల్ల జాన్వీ పలు రకాల పని సంస్కృతులను అర్థం చేసుకునే అవకాశం పొందుతోంది. ఇలాంటి పాన్-ఇండియా ప్రయత్నాలు జాన్వీని ఒక ప్రాంతానికి పరిమితం చేయకుండా గ్లోబల్ ఆడియన్స్‌కు చేరువ చేస్తున్నాయి. మొత్తానికి శ్రీదేవి నటవారసురాలిగా జాన్వీ ఎంచుకుంటున్న ఈ భారీ చిత్రాలు తనను కేవలం ఒక బాలీవుడ్ నటిగానే కాకుండా.. దక్షిణాదిలో కూడా తిరుగులేని స్టార్‌గా నిలబెట్టే అవకాశం ఉంది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965